దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 99 | ది.21-6-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలు

నాలుగు గంటల పాటు అమరావతిలో సీఎం పర్యటన....రాజధాని భవనాల పరిశీలన

- ప్రజా రాజధానిని అపహాస్యం చేసి విధ్వంసం చేశారు
- ఒక వ్యక్తి మూర?త్వంతో రాష్ట్రానికి తీరని నష్టం
- నాడు పుణ్యనదుల నుంచి తెచ్చిన నీరు, మట్టి వల్లనే నేడు మళ్లీ అమరావతి నిలబడింది
- 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన ఏకైక ప్రాజెక్టు అమరావతి
- 80 శాతం పూర్తి అయిన నిర్మాణాలను అలాగే వదిలేశారు
- రాజధాని పనులపై వైట్ పేపర్ విడుదల చేస్తాం...అందరి సహకారంతో, ప్రణాళికతో ముందుకు పోతాం -సీఎం నారా చంద్రబాబు నాయుడు

రాష్ట్రానికి అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలని...గత పాలకుల మూర?త్వం వల్ల రెండూ విధ్వంసానికి గురయ్యాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారాజధాని అమరావతిని అపహాస్యం చేసి విధ్వంసం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో తన రెండో పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు గురువారం అమరావతి రాజధానిలో పర్యటించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన, విధ్వాంసాలకు గురైన నిర్మాణాలు, శిథిలాలను పరిశీలించారు. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చిన ఉండవల్లిలోని ప్రజావేదిక శిథిలాలను మొదట పరిశీలించారు.

అమరావతి,జూన్ 20 (వార్తాప్రభ) : అక్కడి నుండి బయలుదేరి ఉద్దండరాయునిపాలెంలో ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా నాడు రాజధానికి భూమిపూజ జరిగిన వేదిక వద్ద మోకాళ్లపై ప్రణమిళ్లారు. అక్కడ నుంచి బయలుదేరి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మించిన గృహాలను పరిశీలించారు. తరువాత ఆలిండియా సర్వీసెస్ న్యాయూర్తుల కోసం నిర్మించిన భవన సముదాయాలు పరిశీలించారు. అనంతరం మంత్రుల నివాస గృహాలు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల, నాలుగవ తరగతి ఉద్యోగుల కోసం నిర్మించిన అపార్ట్మెంట్లను పరిశీలించారు. ప్రతి నిర్మాణం లోపలికి వెళ్లి ఆయా ఫ్లాట్స్ విస్తీర్ణం, ప్లాన్ లో ఉన్న సౌకర్యాలు, డిజైన్ల గురించి అధికారులతో మాట్లాడారు. అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్డులో ఉన్న సిఆర్ డిఎ భవనం వద్ద మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఏ అంటే అమరావతి....పీ అంటే పోలవరం.. 'రాజధాని కోసం భూములిచ్చిన రైతులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. "అనేక సవాళ్లను, కేసులను అధిగమించి 1,631 రోజులు ఆందోళనలు చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభుత్వం మారడంతో అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతో రైతులు ఆందోళనలు విరమించారు. రాజధాని కోసం రైతులు చేసిన పోరాటం...భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ఏపీ అనే పదంలో ఏ అంటే అమరావతి...పీ అంటే పోలవరం. అమరావతి ప్రజారాజధాని...తెలుగువారికి చిరునామాగా ఉంటుంది. 5 కోట్ల మంది ప్రజలకు దశ, దిశను నిర్దేశిస్తుంది. ఉపాధికోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గర్వంగా పనులు చేసుకోవచ్చు. కానీ రాజధానిని జగన్ అతలాకుతలం చేశారు. దక్షిణ భారతదేశంలో ఎక్కువనీళ్లు ఉండే నది గోదావరి. పోలవరం నిర్మాణం జరిగి నదులు అనుసంధానం చేస్తే ప్రతి ఎకరాకు నీళ్లివ్వచ్చు. విభజన అనంతరం రాజధాని కట్టుకోవడానికి ఆర్థిక తోడ్పాటు, పోలవరం పూర్తి చేసుకునేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి, అమరావతి రాజధానికి ఆర్థిక సాయం చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చింది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

పోలవరం-అమరావతి వ్యక్తిగత అంశాలు కావు.. 'ప్రజలు కూటమికి ప్రజలు ఏకపక్షంగా ఓట్లు వేశారు...రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద విజయం ఎప్పుడూ రాలేదు. ఒక వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి పనికిరాడని ప్రజలు తీర్పు ఇచ్చి 11 సీట్లకు పరిమితం చేశారు. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి, అర్హతలేని వ్యక్తి సీఎం అయితే రాష్ట్రం ఎంత నష్టపోతుందో గత ఐదేళ్లలో చూశాం. పోలవరం, అమరావతి ప్రాజెక్టులు వ్యక్తిగత అంశానికి సంబంధించినది కాదు...వ్యక్తికి, వర్గానికి, ప్రాంతానికి పరిమితమైనవి కావు. వాటి ద్వారా సంపద సృష్టి జరిగి ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది....అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పెరుగుతాయి. ప్రజల్ని సాధికారితవైపు నిలబెట్టవచ్చు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం పూర్తైతే రాయలసీమ రతనాలు సీమ అవుతుంది. గత ప్రభుత్వం పోలవరంను గోదావరిలో కలిపింది. పోలవరానికి శాపంగా మారిన వ్యక్తి వల్ల, మూర?త్వం వల్ల ఖర్చు కూడా రెట్టింపు అయ్యింది." అని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆ మహిమే రాజధానిని కాపాడింది.. "ఎవరైనా సీఎం అయితే మంచి కార్యక్రమంతో ప్రజలను మెప్పిస్తారు. కానీ ప్రజావేదిక కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. రాజధానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. 16 వేల గ్రామాలు, దేశవ్యాప్తంగా పవిత్రమైన ప్రాంతాల నుండి మట్టి, నీళ్లు తెచ్చి అందరు దేవుళ్ల ఆశీర్వాదాలతో శంకుస్థాపన చేశాం. ప్రధాని నరేంద్రమోదీ కూడా పార్లమెంట్ మట్టి, యమునా నది నుండి నీళ్లు తెచ్చి నాడు మనకు సంఘీభావం తెలిపారు. ఆ మహిమే నేడు రాజధానిని కాపాడింది. తాత్కాలికంగా కొంతమంది అతాలకుతలం చేయాలనుకున్నా ఈ మహత్యం వల్ల మళ్లీ నిలబెట్టుకోగలిగాం" అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

త్వరలో శ్వేతపత్రం విడుదల.. "రాజధానిలో ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయి...పైగా ఇష్టానుసారంగా విధ్వంసం చేశారు. పైపులు, ఇసుక దొంగతనం చేయడంతో పాటు రోడ్లను కూడా తవ్వకుపోయారు. ఒక్క బిల్డింగును కూడా పూర్తి చేయలేదు. రోడ్ల నిర్మాణాలన్నీ సగంలో ఆగిపోయాయి. కొన్ని బిల్డింగ్ లు 80 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఐఎఎస్, ఐపిఎస్, జడ్జీల భవనాలు, మంత్రులు భవనాలు, గెజిటెడ్ అధికారుల, నాన్ గెజిటెడ్ అధికారుల భవనాల నిర్మాణం ప్రారంభించాం....ఆ పనులన్నీ అర్థాంతరంగా నిలిపేశారు. శ్వేతపత్రం విడుదల చేసి రాజధాని ప్రస్తుత పరిస్థితిపై ప్రజలకు వివరాలన్నీ తెలుపుతాం. ప్రజల్లో కూడా గత ప్రభుత్వం విధ్వంసంపై చర్చ జరగాలి. ఏం చేయాలనే దానిపై అధ్యయనం చేయాల్సి ఉంది." అని సీఎం చంద్రబాబు తెలియజేశారు.

తెలుగుజాతి గర్వంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి.. 'తెలుగుజాతి గర్వంగా, గౌరవంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి. విశాఖను ఆర్థిక రాజధానిగా, కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలనుకున్నాం. కేంద్రం 12 విద్యా సంస్థలను ఇచ్చింది.

అసెంబ్లీ ప్రోటెం స్పీకర్ గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి

- రాజ్ భవన్ లోని దర్బార్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్
- గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి

విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ప్రోటెం స్పీకర్ గా సీనియర్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరితో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం రాజ్ భవన్ లోని దర్బార్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రస్తుతం రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రోటెం స్పీకర్ గా ప్రమాణ స్వీకారం చేయడంపై మంత్రులు, శాసనసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రేపటి నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రోటెం స్పీకర్ గా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడిస్తూ ఈ సందర్భంగా ప్రోటెం స్పీకర్ గా తనతో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ చేత ప్రోటెం స్పీకర్ గా ఎంపిక కాబడిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి నియామక పత్రాన్ని ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సెక్రటరీ జనరల్ పిపికె. రామాచార్యులు సభలో చదివి వినిపించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర చౌదరి, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, టీజే భరత్, సవిత, ఎం.రాం ప్రసాద్ రెడ్డి, శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ, పి. అదితి గజపతి రాజు, బోండా ఉమా మహేశ్వరరావు, బోడె ప్రసాద్, బొలిశెట్టి శ్రీనివాసులు, సుందరపు విజయ్ కుమార్, ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొని అభినందనలు తెలిపారు.

గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలి

- ఉపాధి హామీ నిధులు సద్వినియోగం కావాలి
- నిధుల వినియోగం, సోషల్ ఆడిట్ నిర్వహణపై సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ అధికారులతో రెండున్నర గంటలపాటు సమీక్షజ్

విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) : ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలని ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) విభాగం అధికారులతో పవన్ కళ్యాణ్ గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ ప్రక్రియపై కూలంకషంగా చర్చించారు. సుమారు రెండున్నర గంటలసేపు సమీక్ష సమావేశం సాగింది. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ జరిగే తీరును, నిధుల దుర్వినియోగం జరిగితే గుర్తించే పద్ధతిని అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. సోషల్ ఆడిట్ సమావేశాలు గ్రామాల్లో ఎన్ని నిర్వహించారు, అందుకు సంబంధించిన వివరాలను తెలియ చేశారు. క్షేత్రస్థాయిలో ఉపాధి మేట్లు పరిధిలో జరిగిన పనులు, వాటి వివరాలు, ఉపాధి హామీ పనుల పురోగతి, నిధులు ఏ మేరకు సద్వినియోగం అయ్యాయి, దుర్వినియోగానికి సంబంధించిన కేసులను వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకంలో నిధులను సద్వినియోగం చేసుకొంటేనే సత్ఫలితాలు వస్తాయని, ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా గ్రామీణ అభివృద్ధి కోసం ఎలా వినియోగించుకోవచ్చనే అంశంపై చర్చించారు. సోషల్ ఆడిట్ పక్కాగా జరగాలని, గ్రామాల్లో సోషల్ ఆడిట్ సభలు ప్రోటోకాల్ ను అనుసరించి ఓ పద్ధతి ప్రకారం నిర్వహించాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ నిధులు ఏమాత్రం దుర్వినియోగం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ పక్కగా ఉండాలని ఆదేశించారు.

సినిమాటోగ్రఫీ మంత్రిగా కందుల దుర్గేష్ బాధ్యతల స్వీకరణ

అమరావతి,జూన్ 20 (వార్తాప్రభ) : రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రిగా కందుల దుర్గేష్ బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యత చేపట్టేందుకు రాష్ట్ర సచివాలయానికి కుటుంబ సమేతంగా వచ్చిన ఆయనకు వేద పండితులు పూర్ణకుంభం తోను, అధికారులు పుష్ప గుచ్చాలను అందజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య ఆ భగవంతునికి షోడశోపచారా పూజ నిర్వహించిన తదుపరి తమ సీట్లో ఆసీనులు అయ్యారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రూ.2.31 కోట్లతో 10 టూరిజం బోట్లను కొనుగోలు చేసే ఫైలుపై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 976 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతంతో మరియు సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో అలరారే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పర్యాటక పరంగా ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు.

గుజరాత్ తరహాలో రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధిపరుస్తాం

- రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య & ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్

అమరావతి, జూన్ 20 (వార్తాప్రభ) : పారిశ్రామిక వృద్ధిలో అత్యుత్తమ స్థానాన్ని పొందిన గుజరాత్ రాష్ట్రం తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. గుజరాత్ లో ఉన్న గిఫ్ట్ సిటీ తరహాలో ఆంధ్ర ప్రదేశ్ లో కూడా గిఫ్ట్ సిటీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. గురువారం ఉదయం 9.00 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ లో రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి పర్చేందుకు పటిష్టమైన ప్రణాళికలతో వ్యూహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తామన్నారు. దేశ విదేశాలకు చెందిన పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి తరలి వచ్చేలా రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తామన్నారు.

ఏపీ కొత్త డీజీపీగా ద్వారకా తిరుమలరావు

- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్
- అనూహ్యంగా హరీష్ కుమార్ గుప్తాకు ఏపీ పోలీస్ బాస్‌గా అవకాశం
- ఇప్పుడు కొత్త ప్రభుత్వం హరీష్ కుమార్ స్థానంలో తిరుమలరావును నియమించిన వైనం

అమరావతి ,జూన్ 20 (వార్తాప్రభ) : ఏపీ కొత్త డీజీపీగా ద్వారకా తిరుమలరావు నియమితులయ్యారు. ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా విధులు నిర్వహిస్తున్న ద్వారకా తిరుమలరావును డీజీపీగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరభ్ కుమార్ ప్రసాద్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ద్వారకా తిరుమల రావు 1989 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. తిరుమలరావు 2021 జూన్ నెలలో ఏపీఎస్ ఆర్‌టీసీ ఎండీగా నియమితులయ్యారు. ఆర్‌పీ ఠాకూర్ పదవీ కాలం మే 31న ముగియడంతో ఈయనకు అప్పటి వైఎస్ జగన్ ప్రభుత్వం ఆర్‌టీసీ ఎండీగా నియమించింది. గత మూడేళ్లుగా ఆయన ఆర్టీసీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అంతకుముందు రైల్వే శాఖ డీజీపీగా ఉన్నారు. విజయవాడ సీపీగానూ పని చేశారు. గతంలోనూ విజయవాడ సీపీగా చేసిన గౌతమ్ సవాంగ్ వైసీపీ ప్రభుత్వంలో డీజీపీ అయిన విషయం తెలిసిందే. ఇక గత నెలలో ఏపీలో ఎన్నికలకు కొన్ని రోజుల ముందు డీజీపీగా ఉన్న కేవీ రాజేంద్రనాథ్ రెడ్డిపై ఈసీ బదిలీ వేటు వేసింది. ఆ సమయంలో ద్వారకా తిరుమలరావును ఏపీ డీజీపీగా నియమించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అనూహ్యంగా హరీష్ కుమార్ గుప్తాకు ఏపీ పోలీస్ బాస్‌గా అవకాశం దక్కింది. దాంతో మే 6న ఆయన బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సంఘం నిర్ణయంతో ఎన్నికల నిర్వహణ మొత్తం హరీష్ గుప్తా డీజీపీగానే కొనసాగింది. ఇటీవల ఏపీలో చంద్రబాబు నేతృత్వంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ క్రమంలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీల పర్వం కొనసాగుతోంది. కాగా, రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేసిన తరువాత సీనియర్లు అయిన అంజనా సిన్హా, ఎం ప్రతాప్ లను కాదని హరీష్ ను పోలీస్ బాస్‌గా ఈసీ నియమించింది. కొత్తగా ఏర్పాటైన చంద్రబాబు ప్రభుత్వం ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా ఉన్న ద్వారకా తిరుమలరావును రాష్ట్ర డీజీపీగా నియమించింది. అలాగే తిరుమలరావు సీనియార్టీ ప్రకారం ఆయనకు పోలీస్ బాస్ అవకాశం దక్కింది.

ఆలయాల పవిత్రతను కాపాడేందుకు సమష్టి కృషి

- ఆలయాల ప్రతి సెంటు భూమినీ పరిరక్షిస్తాం
- ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా విధుల నిర్వహణ
- బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఈ రెండు దస్త్రాలపైనా సంతకాలు
- రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) : ధర్మో రక్షతి రక్షితః.. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందనే గొప్ప మాటల్ని నమ్ముతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని, ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాల పవిత్రతను కాపాడేందుకు, ఆలయాల ప్రతి సెంటు భూమినీ పరిరక్షించేందుక సమష్టిగా కృషిచేస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనరేట్‌లో గురువారం ఉదయం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ధూప దీప నైవేద్య పథకం కింద అర్చకులకు ఇచ్చే మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచి, శ్రేయోనిధి నుంచి అందించే దస్త్రంతో పాటు ఆలయాల పవిత్రతను, ఔన్నత్యాన్ని కాపాడేలా ఆలయ పునర్నిర్మాణ పనుల పర్యవేక్షణ, అనుమతులకు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుకు సంబంధించిన దస్త్రంపైనా మంత్రి సంతకాలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆశీస్సులతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని.. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి, పాలక వర్గాల నుంచి వచ్చిన వారికి, శ్రేయోభిలాషులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మ్యానిఫెస్టో, కూటమి ప్రణాళికలోని అంశాలను ప్రాధాన్యంగా శాఖ అభివృద్ధికి కృషిచేయనున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి వారి సలహాలు తీసుకోవడం జరిగిందని.. ఇదే విధంగా దేవుని ఆశీస్సులు, ప్రధాన పీఠాధిపతులు, మఠాధిపతుల ఆశీస్సులతో ఈ శాఖ పూర్తిస్థాయిలో పనిచేస్తుందని పేర్కొన్నారు.

వార్తాప్రభ - పంచాంగం

శుక్రవారము 21-6-2024

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

రాహుకాలం - 10:39 నుండి 12:18 వరకు
యమగండం - 15:36 నుండి 17:14 వరకు
అమృత ఘడియలు - 09:27 నుండి 11:04 వరకు
దుర్ముహూర్తం - 08:10 నుండి 09:02 వరకు
తిథి - చతుర్దశి 07:32 వరకు
నక్షత్రం - జ్యేష్ఠ 18:18 వరకు

వార్తాప్రభ తెలుగు దినపత్రిక

క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు : 9347993188

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు

వార్తాప్రభ - రాశిఫలాలు

12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

మేష రాశి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు చేసే పనిలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ-రు ఎక్కువగా సొంతంగా కష్టపడాలి. మీ వ్యక్తిత్వంలో కొత్త ఆకర్షణ ఉంటుంది. అయితే, వ్యాపార విషయాలలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు, మీరు మంచి ఆలోచన, అవగాహనను ఉపయోగించాలి.

వృషభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు పిల్లల పురోగతిని చూసి సంతోషిస్తారు. మీ కుటుంబంలో పెండింగ్‌లో ఉన్న కొన్ని పనులు మీ సోదరులు, సోదరీమణుల సహాయంతో ఈరోజు పూర్తి చేయబడతాయి. అయితే మీరు బయటి ఆహారాన్ని తినకూడదు.

మిధున రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు కొన్ని అపార్థాల వల్ల మీ ప్రేమ జీవితంలో కొన్ని సమస్యలు తలెత్తొచ్చు. ఈరోజు మీకు మధ్యస్తంగా ఫలవంతంగా ఉంటుంది. ఈరోజు మీరు వ్యక్తిగత సంబంధాలలో విభేదాలను ఎదుర్కోవాల్సి రావొచ్చు. మీ ఖర్చులను నియంత్రించుకోవాలి.

కర్కాటక రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు పని ప్రదేశాలలో యువతను ప్రోత్సహించడంలో విజయం సాధిస్తారు. ఈరోజు మీ పిల్లల కెరీర్‌కు సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకోవచ్చు. అది అతని/ఆమె భవిష్యత్తును బలోపేతం చేస్తుంది.

సింహ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు ఆర్థిక పరిస్థితి బలంగా ఉంది. అందులో మీరు స్వేచ్ఛగా షాపింగ్ చేయవచ్చు. మీరు కుటుంబ బాధ్యతలను కూడా చక్కగా నిర్వర్తిస్తారు. కుటుంబసభ్యులు, పిల్లలు కూడా ఈరోజు మీ నుండి కొన్ని అభ్యర్థనలు చేయొచ్చు.

కన్య రాశి వారి ఫలితాలు.. ఈ రాశి విద్యార్థులు తమ భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో వారి ఉపాధ్యాయులు, కుటుంబసభ్యుల మద్దతు లభిస్తుంది. మీ వ్యాపారంలో వేగవంతమైన మార్పులు ఉంటాయి. కొత్త అవకాశాలు కూడా మీ ముందుకొస్తాయి.

తులా రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు అనవసరమైన లావాదేవీలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే ఇందులో అదృష్టం మీకు అనుకూలంగా ఉండదు. సహనంతో మీరు అన్ని సమస్యలను అధిగమిస్తారు. మీ పనిపై దృష్టి కేంద్రీకరించాలి.

వృశ్చిక రాశి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు ఏదైనా పని చేయాలని ప్లాన్ చేసుకుంటే, దానికి తగిన సమయం ఉంటుంది. ఉద్యోగులు కార్యాలయంలో సహోద్యోగుల సహకారం మీకు అన్ని సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మీ ప్రేమ జీవితంలో మీ మానసిక స్థితి సంతోషంగా ఉంటుంది.

ధనస్సు రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు ఏదైనా పని చేయాలని ప్లాన్ చేసుకుంటే, దానికి తగిన సమయం ఉంటుంది. ఉద్యోగులకు కార్యాలయంలో సహోద్యోగుల సహకారం మీకు అన్ని సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

మకర రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు కుటుంబంలో ఏదైనా టెన్షన్ ఉంటే అది ఈరోజు ముగుస్తుంది. మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. మీ పాత స్నేహితులను కలుసుకుంటారు. దీని వలన మీ జీవితంలో సంతోషంగా ఉంటారు.

కుంభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు రాజకీయాలతో ముడిపడిన వారి పనిలో మీరు విజయం సాధిస్తారు. మీ జీవిత భాగస్వామి యొక్క భావాలను అర్థం చేసుకునే అవకాశాన్ని పొందుతారు. మీ జీవిత భాగస్వామి సంతోషంగా కనిపిస్తారు.

మీన రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతారు. మీ వైవాహిక జీవితం ఆనందంగా ఉంటుంది. ఆర్థిక స్థితి కోసం మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఈరోజు మీరు పరిచయస్తుల ద్వారా వ్యాపారంలో లాభాన్ని పొందుతారు.

హమాలీ ముఠా సివిల్ సప్లై వర్కర్స్ కు ఉపాధి పై భరోసా కల్పించాలి

● గత ప్రభుత్వాదేశాలకు స్వస్తి పలకండి

కాకినాడ,జూన్ 20 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ ముఠా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఉదయం కాకినాడలో స్థానిక సంజీవ నగర్ లో ఉన్న సివిల్ సప్లై మెయిన్ గోడౌన్ వద్ద కాకినాడ జిల్లాలో ఉన్న 7 ఎం. ఎల్. ఎస్ పాయింట్స్ వద్ద పనిచేస్తున్న హమాలీ వర్కర్స్ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన ఈరోజు ప్రారంభమైంది. దీనికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ ముఠా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తలాటం వీర వెంకటరావు (వీరబాబు) ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. వీరబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలి వర్కర్ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు గఫాదఫాలుగా అనేక వినతిపత్రాలు అందజేసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మెల్యేస్ పాయింట్లు వద్ద ఉన్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు కోర్టుకు వెళ్లారని, కాకినాడ జిల్లాలో అధికారులు మమ్మల్ని నమ్మించి మోసగించి నెట్టేట ముంచారని, వారిని నమ్మి మేము మోసపోయామని వీరబాబు అన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఉన్న ఏడు ఎం.ఎల్. ఎస్ (మండల లెవెల్ స్టాక్) పాయింట్స్ కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు,తుని, దివిలి, జగ్గంపేట, వేలంగి ప్రాంతాల్లో స్టాక్ పాయింట్స్ ఉన్నాయని, అందులో గొల్లప్రోలు, దివిలి, స్టాక్ పాయింట్స్ ను పిఠాపురం కాకినాడ కొన్ని ప్రాంతాల్లో కలుపుతున్నారని దీనితో గొల్లప్రోలు దివిలి ప్రాంతంలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఉపాధి కోల్పోకుండా స్టాక్ పాయింట్స్ ని యధావిధిగా కొనసాగించాలని సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన ఈరోజు ప్రారంభమైందని, ఇది ఆరంభం మాత్రమేనని ముగింపు కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వ ఆదేశాలకు పూర్తిగా స్వస్తి పలికి ఎమ్మెల్యేస్ పాయింట్స్ ను యధావిధిగా కొనసాగించాలని, ప్రభుత్వం మారిన తర్వాత మార్పు జరగాలని, సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ ముఠా వర్కర్స్ కు ఉపాధి భరోసా కల్పించాలని ప్రసాద్ అన్నారు. కాకినాడ జిల్లాలో ఉన్న సివిల్ సప్లై అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని, అవసరమైతే పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి దృష్టికి తీసుకువెళ్తామని ప్రసాద్ అన్నారు. హమాలి కార్మికులను ఉసురు పెట్టొద్దని, ఎమ్మెల్యేస్ పాయింట్స్ ను నమ్ముకుని సుమారు 40 ఏళ్లగా పనిచేస్తున్నారని వారి కుటుంబాలు వారిపై ఆధారపడుతున్నాయని, రవాణా చార్జీల కొరకు కార్మికుల ఉపాధి తగ్గించే ప్రయత్నాలు మానుకోవాలని, మూమెంట్ ప్రారంభం గాక మునుపే మా సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ఆందోళన చేపడతామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, రామకృష్ణ, కోరాడ ప్రసాద్, రాంబాబు, సమ్మెటి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ లపై శాశ్వత కట్టడాలా ?

● సత్వరమే తొలగించండి ● కమిషనర్ జే. వెంకటరావు ఆదేశం

● రైతు బజార్ సందర్శన ● డి-సిల్టేషన్ పనుల పరిశీలన

కాకినాడ,జూన్ 20 (వార్తాప్రభ) : డ్రైనేజీలను ఆక్రమించి వాటిపై శాశ్వత కట్టడాలు నిర్మిస్తే ఎలా ? దీనివల్ల డ్రైనేజీలను శుభ్రం చేయడం చాలా కష్టతరమవుతోంది... పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకంగా మారుతోంది... వెంటనే వీటిని స్వచ్ఛందంగా తొలగించి సహకరించండి... లేదంటే మేమే తొలగించాల్సివస్తుంది.. అంటూ కాకినాడ నగర పాలకసంస్థ కమిషనర్ జే. వెంకటరావు కొంతమంది వ్యాపారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే డ్రైనేజీలను ఆక్రమించి వేసిన స్లాబ్ లను తొలగించి ఖాళీ చేయాలని ఆదేశించారు. గురువారం ఆయన తొలుత కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని రైతు బజార్ ను సందర్శించారు. అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్ లో రోజువారి ఉత్పత్తి అయ్యే కూరగాయల వ్యర్థాల తరలింపు తో పాటు, ఇతర సమస్యలపై కూడా ఆయన ఆరా తీశారు. అదే ప్రాంగణంలో డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న తీరును గుర్తించారు. వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు శుక్రవారం సాయంత్రం రైతు బజార్ వ్యాపారులు, ఇతర అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారు. మార్కెటింగ్ శాఖ కు చెందిన అధికారులు, ఎస్టేట్ అధికారి ఆయన వెంట ఉన్నారు. అనంతరం 9వ సర్కిల్లోనూ, సాంబమూర్తి నగర్ ప్రాంతాలలో జరుగుతున్న పూడికతీత పనులను కమిషనర్ పర్యవేక్షించారు. అక్కడి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. వర్షాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో డి-సిల్టేషన్ పనులను మరింత వేగవంతం చేసి వర్షాలు పడే సమయానికి ఎక్కడా ముంపు ఏర్పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఏ ఒక్క ప్రాంతంలోనూ వర్షపు నిలిచిపోకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఆయన వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు,శానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణ,సచివాలయ ఉద్యోగులు కమిషనర్ వెంట ఉన్నారు.

ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

మంగళగిరి, జూన్ 20 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, మహిళలకు పంచి పెట్టారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలు నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ సందడి చేశారు. పేద ప్రజలకు అండగా ఉంటూ తల్లి లాంటి ఆప్యాయతను చూపుతున్న నారా భువనేశ్వరి దేవుడు ఆశీస్సులతో ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నారా భూవనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్‌గా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు హెరిటేజ్ సంస్థను విజయపథంలో నడిపి వ్యాపార రంగంలో మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల్ని ఆదుకోవడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుండేలా చేస్తూ భువనేశ్వరి అందిస్తున్న సేవలు సదా ప్రశంసనీయమన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో మృతి చెందిన కుటుంబాలను నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా నారా భువనేశ్వరి ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు ఆయా కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. భువనేశ్వరి భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మంగళగిరి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, తాడేపల్లి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన, నియోజకవర్గ, పట్టణ, మండల మహిళ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరుకు త్రెడ్ ఆర్టు చిత్రం బహూకరణ

కాకినాడ,జూన్ 20 (వార్తాప్రభ) : ఏడిద గ్రామానికి చెందిన "పైడిమల రాజు" కాకినాడ జిల్లా కలెక్టర్ జె.నివాస్ చిత్రాన్ని 3x3 అడుగుల పొడవు వెడల్పులు గల ప్లైవుడ్ బోర్డుపై చుట్టూ గుండ్రంగా మేకులను కొట్టి దానిపై నల్లని ధారంతో (త్రెడ్ ఆర్ట్) చిత్రాన్ని తయారు చేయడం జరిగింది. దానిని స్థానిక కలెక్టరేట్ నందు కలెక్టరుకి అభిమానపూర్వకంగా అందజేయడం జరిగింది. తాను ప్రస్తుతం "డిప్లమా ఇన్ ఫైన్ ఆర్ట్స్", డ్రాయింగ్ టి.టి.సి చేస్తున్నానని, ఈ చిత్రాన్ని తయారు చేయడానికి, బచ్చురామం మున్సిపల్ కార్పొరేషన్ గర్ల్స్ హై స్కూల్, జగన్నాధపురం, కాకినాడలో పనిచేయుచున్న టి.టి.సి ఇన్‌స్ట్రక్టర్ చిత్రలేఖనోపాధ్యాయులు అయిన మొగిలినీడి రాధాకృష్ణ పూర్తి సహాయ, సహకారాలు అందించారన్నారు. చిత్రాన్ని మెచ్చుకొనుచూ కలెక్టరు ఇరువురికి అభినందనలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

జి.కొండూరు,జూన్ 20 (వార్తాప్రభ) : స్కూటీ పై వస్తున్న ముగ్గురు యువకులు రోడ్డు క్రాస్ చేస్తున్న ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు యువకులు గాయపడిన సంఘటన జి కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామ శివారు 30 వ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలవరం గ్రామానికి చెందిన షేక్.అబ్దుల్ నబీ (21) తన ఇద్దరు స్నేహితులు షేక్ ఉస్మాన్, షేక్ సుభానీతో కలిసి స్కూటీపై బుధవారం రాత్రి 9గంట ల సమయంలో జి.కొండూరు వైపు వస్తున్నాడు.చెవుటూరు గ్రామ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ట్రాక్టరు రోడ్డుకు ఇటువైపు ఉన్న ఇటుక బట్టీలలోకి వెళ్లేందుకు రోడ్డు క్రాస్ చేస్తుండగా ట్రక్కు వెనుక భాగంలో స్కూటీ ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో అబ్దుల్ నబీ తలకు తీవ్ర గాయం కాగా, అతని ఇద్దరు స్నేహితులకు స్వల్ప గాయాలయ్యాయి.క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అబ్దుల్ నబీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.స్థానిక ఎస్ఐ షబ్బీర్ అహ్మద్ సంఘటన స్థలాన్ని పరిశీలిం చారు. మృతుడి తండ్రి షేక్ గాలిషాహిద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి

● మంత్రి డా.అనగానితో డా.మల్లాడి

కాకినాడ,జూన్ 20 (వార్తాప్రభ) : అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖమంత్రికి కాకినాడ పార్లమెంటు జనసేన పార్టీ ఎన్నికల కమిటీ సభ్యులు డాక్టర్.మల్లాడి రాజేంద్రప్రసాద్ కోరారు.రాష్ట్ర మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన డా.అనగాని డా.మల్లాడి మర్యాదపూర్వకంగా కలిసి, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ బిసి నాయకుడిగా గడిచిన దశాబ్ద కాలంగా మంత్రి డా.అనగానితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని,హ్యాట్రిక్ విజయం సాధించి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కడం చాలా సంతోషంగా ఉందని డా.మల్లాడి తెలిపారు.రెవెన్యూ,రిజిస్ట్రేషన్ల శాఖలో గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను వెలికి తీయడమే కాకుండా అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని మంత్రిని డా.మల్లాడి కోరారు.శాఖను సమూలంగా ప్రక్షాళన చేసి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చినట్లు మల్లాడి రాజేంద్ర తెలిపారు.

కీర్తిశేషులు శ్రీ తలసాని శంకర్ యాదవ్ కు ఘన నివాళులు అర్పించిన బీసీ నేత భేరి

హైదరాబాద్, జూన్ 20 (వార్తాప్రభ) : సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్న మొండా మార్కెట్ వర్తకుల సంఘం అధ్యక్షులు కీర్తిశేషులు తలసాని శంకర్ యాదవ్ ఈ నెల 10వ తారీఖున పరమపదించిన విషయం పాఠకులకు విదితమే. జూన్ 20వ తారీఖున మధ్యాహ్నం , సికింద్రాబాద్ లోని ప్యాట్నీ సర్కిల్లో గల ఆడిటోరియంలో (మహబూబ్ కాలేజ్) లో నిర్వహించిన కీర్తిశేషులు తలసాని శంకర్ యాదవ్ దశదినకర్మలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సహా పెద్ద ఎత్తున తెలంగాణ నేతలు, వేలాదిగా అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ దివంగత శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముండా మార్కెట్లో ఎంతోమంది రైతు కూలీలకు, హమాలీలకు అండగా నిలబడి ఏ సమస్య వచ్చినా పరిష్కరించే నాయకుడు తలసాని శంకర్ యాదవ్ అని నివాళ్ళు అర్పించారు. అదే విధంగా యాదవ సంఘం మరియు బీసీ సంఘాలకు ఎన్నో ఎనలేని గొప్ప సేవలు అందించిన గొప్ప నాయకుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ఎర్ర గుడ్ల ప్రభాకర్ యాదవ్, వి నవీన్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ , శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక సంఘం అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, బిసి ఐక్య వేదిక శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింహ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా బీసీ నాయకులు దొంతిబొ యిన శ్రీనివాస్ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందెల సత్యనారాయణ యాదవ్, ఎర్రగుంట్ల ప్రభాకర్ యాదవ్, తలసాని సాయి యాదవ్, వి నవీన్ యాదవ్ మరియు పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు తలసాని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు అభిమానులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

మరీ ఇంత నిర్లక్ష్యమా...?

● కార్యదర్శులపై కమిషనర్ మండిపాటు ● 41 వ సచివాలయం ఆకస్మిక తనిఖీ ● 11 మందికి షోకాజ్ నోటీసులు

కాకినాడ,జూన్ 20 (వార్తాప్రభ) : విధి నిర్వహణలో సచివాలయ కార్యదర్శుల అలసత్వం పై కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు కొరడా ఝుళిపించారు. బాధ్యత రహితంగా పనిచేస్తున్నారన్న అభియోగంపై 11 కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. గురువారం కాకినాడ గాంధీనగర్ 41 డివిజన్ ఏ-బి సచివాలయాలను కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో అనేక లోపాలను గుర్తించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అడ్మిన్లు, వివిధ విభాగాల సచివాలయ కార్యదర్శుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రెస్ కోడ్ ఉల్లంఘించడం, సమయపాలన పాటించకపోవడం, రికార్డుల నిర్వహణలో అలసత్వాన్ని గుర్తించారు. అక్కడ ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అనేక లోపాలు బయటపడటంతో కమిషనర్ వెంకటరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇందుకు బాధ్యులైన ఆ రెండు సచివాలయాలకు చెందిన 11 మందికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు దగ్గరగా మెరుగైన సేవలు అందించాల్సిన సచివాలయ కార్యదర్శులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే మరిన్ని కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. కాకినాడ నగరంలోని మిగిలిన సచివాలయాలను కూడా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఎటువంటి లోపాలు కనిపించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

బీసీ సంక్షేమం, ఆర్థిక బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ ల మంత్రి ఎస్. సవిత నీ సచివాలయ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా. బత్తుల అప్పారావు తో కలిసి పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న బీసీ నేత పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్

-విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) :

జిల్లా కలెక్టరును కలిసిన సింగరేణి జిఎం!!

● పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేత

పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)పెద్దపల్లి జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన కోయ శ్రీహర్షను సింగరేణి జియం చింతల శ్రీనివాస్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సింగరేణి అధికారులు బాలసుబ్రమణ్యం, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

సీ.ఏం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణీ చేసిన ఏం.ఎల్. ఏ.గాంధీ

శేరిలింగంపల్లి,జూన్ 20 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీ.ఎం.ఆర్.ఎఫ్) ద్వారా మంజూరైన 3,96,000/- మూడు లక్షల తొంబై ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్గాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు,కాశినాథ్ యాదవ్, రాంచందర్,అంకారావు,స్వప్న మరియు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్ -2 అంగన్వాడి స్కూల్ లో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

జవహర్ నగర్,జూన్,20:(వార్తా ప్రభ)జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్-2 అయ్యప్ప కాలనీ అంగన్వాడి స్కూల్ లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం, అంగన్వాడి టీచర్ బి. జయ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.జవహర్ నగర్ హెల్త్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారతి, ఏ ఎన్ ఎం వరలక్ష్మి, మరియు ఆశ వర్కర్ స్వరూప, అంగన్వాడీ టీచర్ బి.జయ, ఆయా.నాగమణి మరియు అంబేద్కర్ నగర్ యువజన కాంగ్రెస్ నాయకులు అబ్బగోని రాజు,కిరణ్, మరియు కాలనీవాసులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. హెల్త్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారతి మాట్లాడుతు నులి పురుగులు నివారణ కొరకు వివరిస్తూ రక్తహీనత తగ్గి పోషణ పెరుగుతుందని మెరుగైన మానసిక మరియు శారీరక అభివృద్ధి పెరుగుతుందని తెలిపారు.అంగన్వాడి పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయడం జరిగింది. వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండాలంటే సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.

' హెడ్ కానిస్టేబుల్ ను అభినందించిన రాచకొండ సిపి'.

హైదరాబాద్/ ఎల్బీనగర్, జూన్ 20 (వార్తప్రభ): రాచకొండ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహిస్తూ పాన్ ఇండియా నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ మూడు బంగారు పతకాలు సాధించారు.ఈ సందర్భంగా నేరేడ్ మేట్ లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ ను తరుణ్ జోషి అభినందించి మాట్లాడారు.సెప్టెంబర్ లో ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ పోటీల్లో,పాల్గొంటున్న నేపథ్యంలో పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు

కాలెక్టర్ ను కలిసిన అవుట్ సోర్సింగ్ అసోసియేషన్ సభ్యులు

అదిలాబాద్ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ ని ఉమ్మడి జిల్లా అవుట్ సోర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం శేఖర్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.

స్వంత ఇల్లు లేని పేద, మధ్యతరగతి ప్రజల స్వంత ఇళ్లు కల నిజం చేయండి

● తక్షణమే ఇల్లు మంజూరు చేయడమే కాక సొంత స్థలం ఉన్న వారికి ఇళ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయండి ● డిప్యూటీ కలెక్టర్ కు బీసీ భేరి రామచంద్రర్ యాదవ్ తో పాటు పలువురు నాయకుల విజ్ఞప్తి.

హైదరాబాద్, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) శేరి లింగంపల్లి బిసి ఐక్యవేదిక ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బి ఎస్.పి కాంటెస్ట్ ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి గోపాల్ ముదిరాజ్, బీసీ లింగం, హైమద్ బాబు యాదగిరి యాదవ్ కృష్ణ ముదిరాజ్కార్యవర్గం సభ్యులు, అభిమానులు శేరి లింగంపల్లి మండల కార్యాలయంలో తాసిల్దార్ మరియు డిప్యూటీ కలెక్టర్ కి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు గురించి మేమొరాండం సమర్పించడం జరిగింది.నాయకులు ఎమ్మార్వో తో చర్చల సందర్భంగా శేరిలింగంపల్లిలో అర్హులైన పేదలకు ప్రస్తుతం రెడీగా ఉన్న కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని, అర్హులైన సొంత స్థలం ఉన్న పేదలకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో 60 గజముల స్థలం కేటాయించి ఇల్లు కట్టుకొనుటకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని భేరి రామచందర్ యాదవ్ కోరడం జరిగింది. శేరి లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ ప్రభుత్వం తప్పని సరి గా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ శేరి లింగంపల్లిలో ప్రభుత్వ భూమి చాలా ఉందినీ, అందులో నిరుపేదలకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు స్థలాన్ని కేటాయించి, ఐదు లక్షలు రూపాయలు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న తాసిల్దార్ కి విజ్ఞప్తి చేస్తూ నిరుపేదలైన అర్హత కల ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కష్టకాలంలో నిరుపేదలైన అర్హులను ఆదుకోవాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ వాళ్లకు కూడా మీరు ప్రభుత్వం ద్వారా సహాయపడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి.నేత ఒంగోరు శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి సత్యనారాయణ యాదవ్ ఎమ్మార్వో ని అభ్యర్థిస్తూ పేదలకు సహాయ పడాలని ఎం.ఆర్.ఓ. గారిని కోరడం జరిగింది. ఆఖరిగా శేరగంపల్లి అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఎమ్మార్వో గారిని రిక్వెస్ట్ చేస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పేదలందరికీ ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ని కోరడం విశేషం. ఈ మెమోరం ఎమ్మార్వో కి సమర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ లింగంపల్లి కార్యదర్శి సత్యనారాయణ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీఎస్పీ పార్టీ ద్వారా ఎమ్మెల్యే గా కాంటెస్ట్ చేసిన ఒంగోరూశ్రీనివాస్ యాదవ్ గోపాల్, లింగం ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, బీసీ సంఘాల నాయకులు అహ్మద్ మరియు అభిమానులు కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

దళితుల తలరాత మార్చబోతున్న అంబేద్కర్ అభయహస్తం పథకం

● దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్న కుమార్ ● అంబేద్కర్ అభయ హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు ● మొదటి విడతగా దళిత జర్నలిస్టులకు అందజేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) కొత్తగూడెం,తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులందరికీ మొదటి విడతగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలు అందజేయాలని కోరుతూ పత్రిక ప్రకటన ద్వారా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కారపు రత్నకుమార్ గురువారం ప్రకటన విడుదల చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులందరికీ అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలు అందజేస్తామని ఆనాడు ఎన్నికలలో వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అన్న మాట ప్రకారమే దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు దళితులకు అందజేయబోతున్నారన్న సమాచారంతో పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగిందని అన్నారు దళిత జర్నలిస్టులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు ఇస్తామని మోసం చేసిందని దళితులు దళిత జర్నలిస్టులు మోసపోయారని నేడు ఆ పరిస్థితి ఉండదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వ్యక్తి ఆయన ఒక శక్తి అని అన్నమాట ప్రకారంగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలు దళితులఅందరికీ ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా ముందు మొదటి విడతగా దళిత జర్నలిస్టుల అందరికీ అందే విధంగా చూడాలని వారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి విశ్వాసం దళిత జర్నలిస్టులకు ఉన్నదని కాంగ్రెస్ గెలుపులో దళిత జర్నలిస్టులు కూడా పాత్ర పోషించారని దళితబంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలని రేవంత్ సర్కార్ యోచిస్తుందని ఈ పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇవ్వనుంది.దీనిపై కసరత్తు మొదలు పెట్టిందని త్వరలోనే కొత్త గైడ్లైన్స్ రానున్నాయి ఉన్నారు కలెక్టర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకు, బీఆర్ఎస్ వాళ్లకు దళితబంధు ఇచ్చారనే ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. 10 లక్షల్లో ఎమ్మెల్యేలే సగం తీసుకున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈసారి పకడ్బంధీగా పథకం అమలుకు ప్రణాళికలు రూపొందిస్తోంది కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం. వయసు, ఆదాయం, ఆస్తి పరిగణలోకి తీసుకుని లబ్ధిదారుడి ఎంపిక చేయనుంది.ఒక్కరికి రూ.12 లక్షలు ఇవ్వనున్న నేపథ్యంలో దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులకు మొదటి విడతగా అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పొగు జాన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ డిమాండ్ చేశారు

ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని తయారు చేద్దాం

● జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,జూన్ 20 (వార్తాప్రభ):ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ డాక్టర్ సృజన అన్నారు..జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. విద్యార్థి,విద్యార్థినులకు ఆల్బెండజోల్టాబ్లెట్ ని వేశారు.అనంతరం ఉచిత నోట్ బుక్స్,స్కూల్ యూనిఫార్మ్ ను పంపిణి చేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ...విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని తయారుచేయాలన్నారు.ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 1-19 సం.ల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నియంత్రించడానికి ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటినే త్రాగాలని,ఆహారంపై మూతలు,పండ్లను, కాయగూరలను శుభ్రమైన నీటితో కడుగి,భోజనం చేసేముందు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోనుట,మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నట్లయితే అరగ్యంగా ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జెడ్ పీ హెచ్ యస్ ఇంచార్జి హెచ్ ఎం భాస్కర్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందర్,చిలివేరి స్వామి, బలరాం,సబ్ యూనిటీ ఆఫీసర్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, శివ కుమార్,కరుణ,గోపాల్,చంద్ర ప్రకాష్ రెడ్డి,బలరాం,మహేందర్ రెడ్డి,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,ఆశ వర్కర్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధతప్త హృదయులకు పరామర్శ!!

కాంగ్రెస్ లీడర్ కుటుంబానికి నాయకుల ప్రగాఢ సానుభూతి

పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)మాతృమూర్తిని కోల్పోయిన బాధతప్త హృదయులకు పరామర్శల వెల్లువ కొనసాగుతున్నది. కాంగ్రెస్ సీనియర్ లీడర్ పెద్దెల్లి ప్రకాష్ తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ తీరని దుఃఖ సమయంలో కాంగ్రెస్ లీడర్ కుటుంబానికి పలువురు నాయకుల ప్రగాఢ సానుభూతి తెలిపేందుకు ప్రకాష్, తన కుటుంబ సభ్యులను నేరుగా కలుస్తున్నారు. ఈ కోవలో మేయర్ అనిల్ కుమార్, ఎక్స్ మేయర్ రాజమణి , పలువురు కార్పొరేటర్లు, పాత్రికేయులు, కాంట్రాక్టర్లు, లాయర్లు ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం

నిజాంపేట్ జూన్ 20 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్ విద్యార్థులకు పుస్తకాలను అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల బ్రతుకులను మార్చేది విద్య మాత్రమేనని. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను అన్ని విధాల ప్రోత్సాహించేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,కొలన్ జీవన్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న..

మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

జవహర్ నగర్,జూన్,20:(వార్తా ప్రభ)జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం శాసన సభ్యులు చామకూర మల్లా రెడ్డి పాల్గొని విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు మరియు ప్రభుత్వం వారు ఉచితంగా ఇస్తున్న పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లను అందజేయడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు నులిపురుగు మాత్రలు తప్పనిసరిగా స్వీకరించాల్సిందిగా వారు కోరుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి కోటేష్ గౌడ్,మాజీ మేయర్ మేకల కావ్య,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బి.ఆర్.ఎస్ నాయకులు, ఉద్యమకారులు, జిల్లా వైద్యాధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు మందుల పంపిణీ కార్యక్రమం

జగద్గిరిగుట్ట జూన్ 20 (వార్తాప్రభ) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని గురువారం స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆల్బెండజోల్ మెడిసిన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యతోపాటు ఆరోగ్యం కాపాడుకోవడానికి వైద్యశాఖ అధికారులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మల్లారెడ్డి. నర్సింగ్ గౌడ్. విటల్ ముదిరాజ్. నరసయ్య. కళిం పటేల్. తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిలకు నులిపురుగుల మాత్రలు పంపిణీ

బెల్లంపల్లి జూన్ 20 (వార్తాప్రభ) బెల్లంపల్లి పట్టణంలో బ్రాంచ్ పాఠశాలలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ కొరకు ఆల్బండోజల్ మాత్రలు విద్యార్థి, విద్యార్థినీలకు పంపిణి చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ రవి కిరణ్, డాక్టర్ సుచరిత,డాక్టర్ సౌజన్య, ఆర్, బి, హెచ్, కె టీమ్, ఏ ఎన్ఎం రుభియా, ఆశాలు, కార్యకర్తలు, బజారు ఏరియా పాఠశాల ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు ,విద్యార్థినిలు పాల్గొన్నారు

ఎడిటోరియల్

అమరావతి కోసం.. ప్రపంచ బ్యాంకుకు చంద్రబాబు!

ఏపీలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. తక్షణం రెండు కీలక ప్రాజెక్టులపై దృష్టి పెట్టారు. దీనిలో పోలవరం, అమరావతి ప్రాజెక్టులు ఉన్నాయి. పోలవరం పర్యటనకు వెళ్లిన చంద్రబా బు అక్కడి పరిస్థితిని సమీక్షించారు. నిర్మాణ వ్యయంపైనా చర్చించారు. దీనికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని చంద్రబాబు దాదాపు నిర్ణయానికి వచ్చారు. ఎలానూ ఇది కేంద్ర ప్రాజెక్టే కాబట్టి.. దీనికి కేంద్రం నుంచి నిధులు తెచ్చుకునే అవకాశం ఉంది.అయితే.. అత్యంత కీలకంగా భావిస్తున్న.. రాష్ట్రానికి సెల్ఫ్ ఇన్ కమ్ తెచ్చే ప్రాజెక్టుగా ఉన్న రాజధాని అమరావతిని పరుగులు పెట్టించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన తాజాగా గురువా రం ఇక్కడ పర్యటించనున్నారు. క్షేత్రస్తాయిలో పనులు ఎక్కడ ఆగిపోయాయి. గత సర్కారు అసలు పను లు పట్టించుకోకపోగా.. పూర్తిగా గాలికి వదిలేసింది. దీంతో ఇప్పుడు జీరో లెవిల్ నుంచి రాజధానిని ప్రారంభించాలని సీఎంచంద్రబాబు నిర్ణయించుకున్నారు.అయితే. కేంద్రం నుంచి నిధులు ఏమేరకు వస్తాయనేది సందేహం. ఇప్పటికే 1500 కోట్లు ఇచ్చామని చెబుతున్నారు. ఇక, మీదట ఇచ్చినా.. ఈ రేంజ్‌లో ఇచ్చే అవకాశం లేదు. దీంతో ప్రత్యామ్నాయంగా చంద్ర బాబు ఆలోచన చేస్తున్నారు. దీనిలో భాగంగా గతంలో చంద్రబాబు రుణం కోసం ప్రపంచ బ్యాంకును ఆశ్ర యించారు. అయితే.. అప్పట్లో ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ.. అనేక లేఖలు రాసి.. ప్రపంచ బ్యాంకును దారి మళ్లించింది. దీంతో అప్పట్లో రుణ ప్రతిపాదనకు బ్రేకులు పడ్డాయి.ఇక, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక.. అమరావతిని ఎంత నిర్లక్ష్యం చేయాలో అంతా చేసేసింది. అయితే.. ఇప్పుడు రాజధానిని సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని సంకల్పం చెప్పుకొన్న చంద్రబాబు గతంలో మాదిరిగానే ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తెప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తెచ్చుకుంటే.. త్వరగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.ఇదేసమయంలో ఎన్నారైల ఉంచి మౌలిక ప్రాజెక్టులకు పెట్టుబడులు సమీకరించేందుకు కూడా చంద్ర బాబు ప్రయత్నిస్తున్నారు. ఇవన్నీ కనుక సాధ్యమైనంత వేగంగా పట్టాలు ఎక్కితే.. అమరావతి ప్రాజెక్టు సాకారం అయ్యేందుకు పెద్దగా సమయం పట్టదని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

సీసీటీవీల ద్వారా త్వరితగతిన సంక్లిష్టమైన కేసుల దర్యాప్తు

కమిషనరేట్ పరిధిలో నేర నియంత్రణలో ఐటీ సెల్ పాత్ర అభినందనీయం. – రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి.

హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్ 20 (వార్తాప్రభ): రాచకొండ కమిషనరేట్ పరిధిలో నవోద్దైన పలు ప్రాధాన్యమైన మరియు సంక్లిష్టమైన కేసుల దర్యాప్తులో ప్రముఖ పాత్ర పోషించిన రాచకొండ ఐటీ సెల్ సీసీటీవీ బృందాన్ని కమిషనర్ తరుణ్ జోషి అభినందించి నగదు పురస్కారం అందించారు.

ఇటీవల మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసుతో పాటు, చర్లపల్లి పరిధిలో జరిగిన ప్రాపర్టీ కేసు, భువనగిరి పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు వంటి పలు ఇతర సంక్లిష్టమైన కేసులను త్వరితగతిన చేదించడంలో ఐటీ సెల్ సీసీటీవీ బృందం యొక్క సాంకేతికపరమైన కృషిని కమిషనర్ ప్రశంసించారు. రాచకొండ ఐటీ సెల్ యొక్క సమర్థవంతమైన పనితీరు ద్వారా ఎన్నో కేసులలో అసలైన నిందితులను వీలైనంత తక్కువ సమయంలోనే పట్టుకోవడం జరుగుతోందని కమిషనర్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న దొంగతనాలు, దోపిడీలు, రోడ్డు ప్రమాదాలు, స్త్రీలు మరియు పిల్లల అపహరణ వంటి ఎన్నో కేసులలో బలమైన సాక్ష్యాధారాలను ప్రతీ ఏరియాలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు అందిస్తున్నాయని సీపీ ప్రశంసించారు. ఐటీ సెల్ విభాగంలోని ప్రతి ఒక్కరూ మరింతగా తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపెరుచుకోవాలని, నూతన సాంకేతిక వనరులను ఉపయోగించుకుని కేసుల దర్యాప్తును సులభతరం చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఏసిపి నరేందర్ గౌడ్, ఇన్స్పెక్టర్ సుధాకర్ మరియు ఇతర సిబ్బంది కమిషనర్ చేతుల మీదుగా నగదు పురస్కారం అందుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి-యు టి ఎఫ్

అనుమసముద్రంపేట జూన్ 20 (వార్తాప్రభ) యుటిఎఫ్ పిలుపుమేరకు ఏఎస్ పేట మండలంలో యూటీఎఫ్ ఉపాధ్యాయులు ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్చేందుకు ప్రభుత్వ పాఠశాలలలో ఉండే సౌకర్యాలను ప్రత్యేకతలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ఏఎస్ పేట టౌన్ తో పాటు చిన్నబిపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. "మనందరి బడి ప్రభుత్వ బడి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తులకు బాటలు వేయాలన్నారు కార్పొరేట్ పాఠశాలలతో పోల్చుకుంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తున్నారని అలాగే ప్రవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వం నుండి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు పథకాలు ఉన్నాయన్నారు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, అంజాద్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మీ అభిమానానికి థాంక్స్ అన్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

విస్సన్నపేట జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక మండల కేంద్రానికి చెందిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు(బుడ్డయ్య) హిందూపురం హ్యాట్రిక్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కు పట్టు శాలువాతో పుష్పగుచ్చాలతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మీ అభిమానానికి థాంక్స్ అని బాలయ్య చెప్పడం జరిగింది. అనంతరం బుడ్డయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన ప్రతి ఒక్కరికి తాను పట్టు శాలువాలతో సత్కరించే కార్యక్రమాన్ని ఫలితాలు విడుదలైన నాటినుండి నిరంతరం ఒక మహా యజ్ఞం వలె నిర్వహిస్తున్నానని చెప్పడంతో యువరత్న బాలకృష్ణ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాను పార్టీ గెలుపు కొరకు సంకల్పం చేసుకొని కాళ్లకు చెప్పులు లేకుండా నిష్టతో ఎలాంటి ఘన పదార్థాలను ఆహారంగా తీసుకోకుండా ఫ్రూట్ జ్యూస్ తో పసుపు కండువా మెడలో ఉంచుకొని దీక్ష తీసుకున్నట్లు చెప్పారు. తాను తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తాను ప్రజా సేవ చేస్తున్నారని నరసాపురం గ్రామంలో ఎస్సీ గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని అందించాలని తెలుగుదేశం పార్టీ పేరుతో గుడులు బడులు ఆసుపత్రులు చర్చి లు తదితరాలకు కొన్నిచోట్ల స్థలాలు మరికొన్ని చోట్ల ఆర్థిక చేయుత చేయటం జరిగింది అన్నారు.మూడు కోట్ల రూపాయలతో కొంత దాతల సహకారంతో దేశంలో మూడవది అయిన శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయ%శీ% నిర్మించడం జరిగిందని యజ్ఞ యాగాదులు ఆలయ ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని (చిన్ని) శివనాథ్, తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు లు తోపాటు రాష్ట్రంలో పలువురు రాజకీయ పెద్దలు హాజరయ్యారని అప్పటికే ప్రచారంలో ఉన్న వాడు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. వేదాలు ఉపనిషత్తులు రామాయణ మహాభారత భాగవత తదితర మహా గ్రంధాలపై పట్టు కలిగి దైవభక్తి ఎక్కువ కలిగిన మీరు నరసాపురం సూర్య లక్ష్మీనారాయణ దేవాలయాన్ని సందేశించవలసిందిగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణను ఆహ్వానించినట్లు బుడ్డయ్య చెప్పారు. రాబోయేవన్నీ మంచి రోజులేనని నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రిగా జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో జన రంజక పాలన అందించటం జరుగుతుందని చెప్పారు.

మంత్రులకు అభినందనలు

తిరుపతి జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) రెవిన్యూ శాఖ మంత్రివర్యులుగా అనగాని సత్య ప్రసాద్ , నీటిపారుదల శాఖ మంత్రివర్యులుగా నిమ్మల రామానాయుడు, బీసీ సంక్షేమ మరియు హాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ శాఖ మంత్రివర్యులుగా సవితమ్మ గురువారం

బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఛాంబర్ లో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిపోయిందని మంచి రోజులు వచ్చాయని నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన కొనియాడారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన మంత్రులను దుశాలలతో గజమాలతో ఘనంగా సత్కరించారు.

పోతిన పద్మ జ్ఞాపకార్థం పేద మహిళలకు చీరలు పంపిణీ

విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) సీనియర్ కాంగ్రెస్ నాయకులు,శ్రీ కనకదుర్గమ్మ గుడి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పోతిన పైడరావు చేతులు మీదుగా గురువారం పేద మహిళలకు చీరలు పంపిణీ నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లావిజయవాడ పశ్చిమ నియోజకవర్గ 47 డివిజన్ పోతిన పైడి రావు వీధిలో.. పోతిన

పైడరావు సతీమణి దివంగత పోతిన పద్మ 8 వ వర్ధంతి సందర్భంగా పైడరావు స్వగృహం వద్ద పేదలకు చీరలు తోపాటు ఆహార పొట్లాలును పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా పైడరావు మాట్లాడుతూ తన శ్రీమతి పద్మ తనకు బౌతికంగా దూరమై ఎనిమిది సంవత్సరాలు అయిందని. ప్రతి ఏటా ఆమెని గుర్తు చేసుకుంటూ ఈ సేవా కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు.ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో. ఇక్కడ ఉన్న పేదలకి చీరలతో పాటు భోజనం పొట్లాలను పంపిణీ చేసి తనశ్రీమతిని ఆత్మ శాంతి చేకూరి విధంగా ప్రార్థించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో.. పోతిన దుర్గారావు..మాకిన సత్యనారాయణ.. పోతిన ఆదిత్య... వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు

విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) జిల్లా కలెక్టరేట్, శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం రెవెన్యూ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) వి.శ్రీనివాసరావు.. రెవెన్యూ అధికారులు, సిబ్బందికి రెవెన్యూ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనిచేయడం గర్వపడాల్సిన విషయమని.. ఎప్పటికప్పుడు శాఖలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకొని అప్‌డేట్ కావాల్సిన అవసరముందన్నారు. బృంద స్ఫూర్తితో పనిచేయాలని, నేర్చుకోవడంలో చిన్న, పెద్ద ఉద్యోగి అనే భావన ఉండకూడదని పేర్కొన్నారు. ఎన్నికలు, ప్రకృతి వైపరీత్యాలు తదితర కీలక అంశాలలో రెవెన్యూ శాఖ ప్రాముఖ్యత చాలా ఉంటుందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ పాలకులు 1786, జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారని, ఆ బోర్డు ఏర్పాటైన జూన్ 20వ తేదీన రెవెన్యూ డేను జరుపుకోవడం జరుగుతోందన్నారు. రెవెన్యూ శాఖ ఉన్నతికి, అభివృద్ధికి అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ కె.రమేష్ కుమార్, జిల్లా ప్రెసిడెంట్ డి.శ్రీనివాస్, కార్యదర్శి బత్తిన రామకృష్ణ, ఏపీ జేఏసీ అమరావతి సెక్రటరీ జనరల్ పాలిశెట్టి దామోదర్, ఏపీఆర్ఎస్ఏ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.శ్రీనివాస మూర్తి, ఎస్.రవీంద్రనాథ్, విజయవాడ డివిజన్ ప్రెసిడెంట్ సీహెచ్ అప్పారావు, కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ యు.ఆనంద్, కె.నాగభూషణం, కోశాధికారి మధు, ఫయాజ్, ఏపీజేఏసీ అమరావతి నాయకులు పాల్గొన్నారు.

"స్టూడెంట్ కిట్స్" పంపిణి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

గిద్దలూరు, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) గిద్దలూరు నియోజకవర్గ నగర పంచాయతీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2024-2025 విద్య సంవత్సరం కి సంబంధించి స్టూడెంట్స్ కిట్స్ బాగ్స్, పాఠ్య పుస్తకాలు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పంపిణీ చేశారు.

రెవిన్యూ మాతృ శాఖ లాంటిది

ఇబ్రహీంపట్నం లో ఘనంగా రెవిన్యూ డే

ఇబ్రహీంపట్నం జూన్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):- ఇబ్రహీంపట్నం రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ డే ను ఘనంగా నిర్వహించారు.రెవిన్యూ ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రభుత్వం జూన్ 20 వ తేదీన రెవిన్యూ డే"గా గుర్తిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అనేది అన్ని ప్రభుత్వ శాఖలకు మాతృ శాఖ లాంటిదని అన్నారు. 20-6-1786 న బోర్డు అఫ్ రెవిన్యూ ఏర్పడిందని, కార్యక్రమంలో ప్రతి మనిషి జీవితంతో రెవిన్యూ శాఖ మమేకమై, ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్ళి, ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్న రెవిన్యూ ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రభుత్వం సంవత్సరం జూన్ - 20 వ రెవిన్యూ డే నిర్వహించే విధంగా గెజిట్ విడుదల చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కుటుంబాలను సైతం విస్మరించి, అన్నివేళలా, ఏ విపత్తు వచ్చిన, కష్టంచ్చిన, సమస్య వచ్చిన ప్రజలకి అందుబాటులో ఉంటూ సేవ చేయటం ఒక రెవెన్యూ శాఖ ప్రత్యేకత అని తెలిపారు. దాత పిక్చర్స్ రా ఇచ్చిన మంచినీటి రిఫ్రిజిరేటర్ను ఎమ్మార్వో రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ని జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వక కలయిక

విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) గవర్నర్‌పేట లోని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ప్రశాంతి లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, పర్యావరణ, అటవీ, శాస్త్రసాంకేతిక శాఖల మంత్రిగా శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం తెల్సిందే.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో పాటు దేశానికి పట్టుగొమ్మలైన పల్లెలు, పల్లె ప్రజల అభివృద్ధికి వీలుకల్పించే శాఖలకు సారథ్యం వహించిన శుభసందర్భంలో శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్‌ను జిల్లా కలెక్టర్ దంపతులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ

జగిత్యాల, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి): ఇటీవల బదిలీల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ నియమితులైన అశోక్ కుమార్ గురువారం జిల్లా జడ్జి నీలిమ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా జడ్జికి పూల బొకే అందించగా వారు ఎస్పికి శుభాకాంక్షలు తెలిపారు..

డైనమిక్ ఆత్మీయ ప్రజా నేత,మాజీ మంత్రి కటారి ఈశ్వర్ కుమార్ పుట్టినరోజు వేడుకలలో స్థానిక యాదవ సంఘ సంఘ ప్రముఖులు మెరుగు మాల కాళీ, మల్లిపూడి శ్రీనివాస్ చక్రవర్తి తదితరులు **వార్త ప్రభ, గుడివాడ**

వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ!!!

మచిలీపట్నం జూన్ 20 (వార్తాప్రభ ప్రతినిధి) మానవసేవయే మాధవ సేవ అనే లక్ష్యంతో ముందుకు వెళుతున్న మంత్రి కొల్లు రవీంద్ర జన్మదినం సందర్భంగా న్యాయవాదులు లంకె వెంకటేశ్వరరావు, తిరుమాని సత్యనారాయణ, డి పోతురాజు లు గురువారం మచిలీపట్నం సుకర్ల బాద్ లోని చేయూత ఫౌండేషన్ లోని వృద్ధ మహిళలకు దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్స్, పంపిణీ చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లే శక్తిని ఇవ్వాలని వృద్ధ మహిళా తల్లులు మంత్రి కొల్లు రవీంద్రను దీవించి, భగవంతుని ప్రార్థించారు. మంత్రి కొల్లు రవీంద్ర జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా చేయూత ఫౌండేషన్ లోని వృద్ధులకు ఉదతా బత్తి సాయం అందించడం జరిగింది అన్నారు. ప్రజల ఆశీర్వాదంతోపాటు భగవంతుని ఆశీస్సులతో మచిలీపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, చేయూత ఫౌండేషన్ నిర్వాహకురాలు తంబాబత్తుల నాగ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు ఆంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు.

కలిదిండి జూన్ 20 (వార్తా ప్రభ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి ఏకొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,మట్టగుంట గ్రామంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ,కొల్లు రవీంద్ర గత ఐదు సంవత్సరాలుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద అనేక పోరాటాలు చేసి ఈ రాష్ట్రమంతటా పర్యటన చేసి బీసీలను చైతన్యవంతులు చేసి ఎన్డీఏ కూటమి విజయానికి విశేష కృషి చేశారని తెలిపారు. అతి సామాన్య కుటుంబంలో పుట్టిన కొల్లు రవీంద్ర తెలుగుదేశం పార్టీలో అంచెలంచెలుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో పోలిట్ బ్యూరో సభ్యునిగా,నేడు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మాత్యులుగా పని చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగీడి వీరబ్రహ్మం,అండ్ రాజు దుర్గారావు,ఒడుగు గణపతి, నల్లమోతు వెంకటేశ్వరరావు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, కోపనాతి శంకర్, గ్రామ పెద్దలు కోపనాతి లక్ష్మీనారాయణ,మోకా రామారావు,తిరుమణి వీర్రాజు, పొన్నాల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విజయం తో మొక్కు తీర్చుకున్న మహిళలు

కొండపల్లి నుంచి దుర్గ గుడికి పాదయాత్ర

ఇబ్రహీంపట్నం జూన్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):-ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే దుర్గ గుడికి పాదయాత్రగా వస్తామని కొండపల్లి బాలాజీ స్ట్రీట్ తెలుగు మహిళలు మొక్కుకున్నారు. కోరిక నెరవేరడంతో గురువారం కొండపల్లి నుంచి దుర్గకి పాదయాత్రగా బయలుదేరి వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సంక్షేమానికి అభివృద్ధికి ఓటేశారని, రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంపాల సీతారామయ్య, అడుసమల్లి హరిబాబు, భయ్యా రామోజీ, మహిళ నేతలు అడుసు మల్లి అనిత గుంటుపల్లి రాజేశ్వరి జంపాల మంజుల, చనుమోలు పద్మావతి, బొర్రా విజయలక్ష్మి, కొడాలి రమాదేవి, ఉమా, రజిని రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో ఎమ్ పి బి కె పార్థసారథి

విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి పై శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి గురువారం వచ్చారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఈ ఓ కే ఎస్ రామారావు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు ..

రికార్డు స్థాయిలో పెరిగిన శ్రీ కనకదుర్గమ్మ హుండీల ఆదాయం

16 రోజులకే రూ3 కోట్ల 23 లక్షల 75 వేల 523 లు హుండీల ఆదాయం

సగటున రోజుకి రూ 20 లక్షల 23 వేల 470 లు ఆదాయం

విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రిపై హుండీల ఆదాయం అనూహ్యంగా హుండీల ఆదాయం పెరిగిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. గురువారం అమ్మవారి హుండీల లెక్కింపు నిర్వహించారు. 16 రోజుల హుండీల ఆదాయం రూ. 3,23,75,523/- లు,1 రోజు సగటు : రూ. 20,23,470/- వచ్చాయని అధికారులు వెల్లడించారు. కానుకల రూపములో బంగారం: 694 గ్రాములు, వెండి: 6 కేజీల 264 గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. విదేశీ కరెన్సీ: యు ఎస్ ఏ 516 డాలర్లు,ఆస్ట్రేలియా 100 డాలర్లు,కొరియా1000 ఒన్ లు,ఇంగ్లాండ్ 40 పౌండ్లు,ఓమన్ 100 బైంసాలు, కేనెడా15 డాలర్లు,యు ఏ ఈ 25 దిర్హమ్స్, కువైట్ 1 దినార్, క్వాటర్ - 24 రియాల్స్,సింగపూర్ 2 డాలర్లు. హుండీల్లో వేశారని అధికారులు తెలిపారు. ఈరోజు హుండీ లెక్కింపు నందు ఆలయ ఈవో కె ఎస్ రామరావు , అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్ పి ఎఫ్ మరియు వన్-టౌన్ పోలీసు సిబ్బంది, అమ్మవారి సేవా దారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆన్ లైన్ నందు ఈ- హుండీ ద్వారా రూ. 59,380/-లు భక్తులు చెల్లించుకున్నారు. ఇదిలావుండగా.....అమ్మవారి దర్శనార్థం విచ్చేయు భక్తులు ఆన్‌లైన్ నందు **www.kanakadurgamma.org** అను వెబ్‌సైట్ ద్వారా ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకొని వారికి కేటాయించిన స్లాట్ నందు త్వరిత గతిన మరియు సులభతరముగా అమ్మవారి దర్శనం పొందవలసినదిగా అధికారులు కోరారు. ప్రత్యక్షముగా దేవస్థానం నకు వచ్చి అమ్మవారి పూజా కార్యక్రమములలో పాల్గొనలేని భక్తులు ఇప్పుడు వారి ఇంటివద్ద నుండే ఆన్ లైన్ ద్వారా (పరోక్ష) సేవలు/పూజలు తమ గోత్ర నామములతో వారు కోరిన రోజున జరిపించుకొని, దుర్గామల్లేశ్వర స్వామివార్ల కృపా కటాక్షములకు పాత్రులు అగుటకు దేవస్థానం వారు అవకాశం కల్పించియున్నారు. Website : www.kanakadurgamma.orgఆలయ యూట్యూబ్ ఛానల్ నందు భక్తులు ఈ పరోక్ష సేవలను వీక్షించవచ్చన్నారు. భక్తులు ఈ సదావకాశమును పూర్తిగా వినియోగించుకొనవలసినదిగా డిప్యూటీ కలెక్టర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి. కే ఎస్ రామారావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

మంత్రులు సవిత, శ్రీనివాస్, జనార్దన్ లకు అభినందనలు

ఇబ్రహీంపట్నం, జూన్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):- బీసీ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సవిత, బీసీ మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, జనార్దన్ లను విశ్వబ్రాహ్మణ సాధికార సమితి నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చంద్రబాబుతోనే బీసీ కులాలకు మంచి రోజులు వస్తాయని ఎదురుచూసిన ప్రజలు ఎన్డీయే కూటమిని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి మంచి రోజులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. విజనరీ ఉన్న నాయకుడు కాబట్టే రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టారన్నారు. అభివృద్ధి, సంక్షేమం అంటూ ముందుకు వచ్చిన ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేసి, మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గోడి నరసింహాచార్యులు, సంఘం అధ్యక్షుడు డాక్టర్ చింతాడ బ్రహ్మానందరావు, అఖిల భారత విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి యలగందుల రాజశేఖర్, ఉత్తరాంధ్ర విశ్వబ్రాహ్మణ సాధికార కన్వీనర్ శివకోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నున్న పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎన్ నాగరాజు సస్పెండ్

విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)చెడునడత కలిగిన వ్యక్తులతో సత్సంబంధాలు కలిగి ఉండి విధులలో అలసత్వం వహించిన హెడ్ కానిస్టేబుల్ ని పోలీస్ కమిషనర్ పి. హెచ్. డి. రామకృష్ణ గురువారం సస్పెండ్ చేశారు. నున్న పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎన్. నాగరాజు సక్రమంగా విధులు నిర్వహించకుండా రౌడీ షీటర్లు, గంజాస్మగ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకుని వారితో కలిసి మద్యం సేవించడం వంటివి చేస్తున్నాడని, నడిరోడ్లపై పార్టీలు చేసుకుంటూ విధులపట్ల నిబద్ధత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అలసత్వం ప్రదర్శిస్తున్నాడని వచ్చిన సమాచారం మేరకు విచారించిన అనంతరం పోలీస్ కమీషనర్ పి. హెచ్. డి. రామ కృష్ణ నున్న హెడ్ కానిస్టేబుల్ ఎన్. నాగరాజును సస్పెండ్ చేశారు. చెడునడత కలిగిన వ్యక్తులతో సత్సంబంధాలు కలిగి ఉండటం, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, అటువంటి వారిపై చర్యలు తప్పవని, ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా నిక్కచ్చిగా వ్యవహరిస్తూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఈ సందర్భంగా అధికారులను మరియు సిబ్బందిని పోలీస్ కమీషనర్ గారు హెచ్చరించారు.

చంద్రాల హైస్కూల్ లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణి

వైలవరం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)మండలంలోని చంద్రాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను ఆ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జొన్నలగడ్డ గంగాధరరావు మాట్లాడుతూ ప్రభుత్వం స్టూడెంట్ కిట్ స్కీమ్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి పేద,మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలనుకోవడం శుభ పరిణామం

అన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం నాటికే విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు అందజేస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో నైపుణ్యతను ప్రదర్శిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నక్కా వెంకట రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరదా శ్రీను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు సుంకి రెడ్డి , శ్రీనివాసరావు, పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్లు వేములకొండ మహాలక్ష్మి, మెండ్యాల దుర్గారావు, ఉమా మహేశ్వరి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రజకులకు అండగా ఉంటాము టిడిపి మండల అధ్యక్షులు రావి లక్ష్మీనరసా రెడ్డి

చేజర్ల జూన్ 20 (వార్తాప్రభ) గ్రామంలోని రజకులకు సంబంధించిన దోబీ ఘాట్ లో గత 5 సంవత్సరాలనుండి అభివృద్ధి నోచుకోక నిరుపయోగంగా ఉన్నది. గురువారం చేజర్ల గ్రామ రజక సోదరులు అందరూ కలసి చేజర్ల మండల టీడీపీ అధ్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డిని కలసి మా వృత్తి కొరకు నిరూపయోగంగా వున్న దోబీ ఘాట్ ను ఉపయోగ పడేలా తమరు చొరవ తీసుకోవాలి అని కోరుకున్నారు. వెనువెంటనే అక్కడికి వెళ్లి చూసి వెంటనే దోబీ ఘాట్ చుట్టూ జెసిబి తో చదును చేపించి దోబీ ఘాట్ కు అవసరమైన కరెంటు మరమ్మత్తుల కొరకు కరెంట్ వారిని పిలిపించి తక్షణమే అందుబాటులోకి తీసుకురావటం జరిగింది. మరియు పైపులైన్లు వేపించడం జరిగింది. అందుకుగాను చేజర్ల గ్రామ రజకులు రావి లక్ష్మీనరసారెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రెండవ రోజు అన్న క్యాంటీన్ నిర్వహణ.

దాత పెరుగు నాగరాజుకు ఎన్డీఏ కూటమి నాయకులు సన్మానం.

కైకలూరు జూన్ 20 (వార్తా ప్రభ) కైకలూరు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అయినా సందర్భంగా,కైకలూరు

నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు కామినేని శ్రీనువాస్ ఆదేశాలు మేరకు 2.వరోజు కూడా అన్నా క్యాంటిన్ కొనసాగడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహికులు కైకలూరుజనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) తెలుగు యువత రాష్ట్ర కార్యాదర్శి పుల రాజీ మాట్లాడుతూ,మాజీ మంత్రి కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఏర్పరచు వరకు ఈ కార్యక్రమము కొనసాగుతుంది. అని ఈరోజు దాత జనసేన నాయకులు పెరుగు నాగరాజ వదర్లపాడు జనసేన మరియు కూటమి నాయకులు శలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కొల్లి బాబి, తోట లక్ష్మీ , బోయిన రాజేష్ , వర్రె హనుమాన్ ,మంగినేని రామకృష్ణ ఎంపీటీసీ, తులసి పూర్ణ, వడ్డాపు ప్రసాద్, ఎస్ కొండలరావు, కోటి నాగరాజు, మునగాల పృథ్వీ, రమేష్ రాజు రమేష్ రాజు. శివ ప్రసాద్, ఆగొల్ల రామకృష్ణ, సూర్య ప్రకాష్ పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

పవిత్ర సంగమంలో నిత్య హారతులను పునః ప్రారంభించాలి

ఇబ్రహీంపట్నం, జూన్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):- రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం పవిత్ర సంగమంలో తిరిగి నిత్య హారతులను ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 2016లో టీడీపీ ప్రభుత్వ హయాంలో కృష్ణా పుష్కరాలు విజయవంతం చేశారన్నారు. అదే సందర్భంలో పవిత్ర సంగమంను సుందరంగా తీర్చిదిద్ది కృష్ణా నదిలో నిత్య హారతులు ఇచ్చేవారని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం హారతుల కార్యక్రమాన్ని నిలిపివేసిందన్నారు. దీంతో ఎంతోమంది చిరు వ్యాపారులు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలిచిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హారతుల కార్యక్రమాన్ని పునః ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ని దర్శించుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు

విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి పై గురువారం శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయమునకు కుటుంబసభ్యులతో కలసి విచ్చేసిన రాష్ట్ర నీటి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కి ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో కె.ఎస్ రామరావు స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీ అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. అనంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు ...

‘ నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్”

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్ 20 (వార్త ప్రభ): నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.మన్సురాబాద్ డివిజన్ పరిధిలోగల పవన్ గిరి కాలనీకి చెందిన భారత్ చంద్ర తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకున్నారు.డాక్టర్ల సూచన మేరకు ఎమ్మెల్యేను సంప్రదించగా,ఆయన సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రిలీజైన రిలీజైన రూ1.15 లక్షల చెక్కును బాధితుని తండ్రి భార్గవ రాంరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘుమారెడ్డి పాల్గొన్నారు.

హెచ్.పి పెట్రోల్ బంకును ప్రారంభించిన ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి.

కైకలూరు జూన్ 20 (వార్తా ప్రభ) ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరు పోలీస్ స్టేషన్ పక్కన గల నూతనంగా నిర్మించిన పోలీసువారి ఆధ్వర్యంలో హెచ్ పి పెట్రోల్ బంకును ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ఆకుల రఘు, రూరల్ సీఐ, రూరల్ ఎస్సై రామకృష్ణ మరియు కైకలూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

వేములవాడ, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) వేములవాడ పట్టణంలోని 14 వార్డు న్యూ అర్బన్ కాలనీలో గోత్రాల సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని వేడుకొన్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, తుమ్ మధు, నామాల లక్ష్మీరాజం, గూడూరి మధు, పుల్కం రాజు, అన్నారం శ్రీనివాస్, అంబాటి చందు, అబ్రహం,తదితరులు ఉన్నారు.

కార్మికుల సంక్షేమం కోసం పాటుపడిన నేత కీర్తిశేషులు మాధవరం సుదర్శన్ రావు

- కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన మాధవరం సుదర్శన్ రావు

కూకట్ పల్లి,జూన్20 (వార్తాప్రభ):కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిన దివంగత నేత మాధవరం సుదర్శన్ రావు కార్మికులతో పాటు ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడని ఎమ్మెల్సీ కుర్మయ్య గారి నవీన్ కుమార్ పేర్కొన్నారు. మాధవరం సుదర్శన్ రావు జయంతి వేడుకలు మూసాపేట్ లోని గుడ్ షెడ్ హమాలి యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.రఘునందన్ నేత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కార్మికులు స్థానిక నాయకులు హాజరై సుదర్శన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులైన సుదర్శన్ రావు ప్రజా సమస్యల కోసం పాటుపడాలని గుర్తు చేశారు. అంతేకాకుండా కార్మికుల సంక్షేమ ధ్యేయంగా గుడ్ షడ్ హమాలిల కోసం పాటుపడ్డారని కొనియాడారు. సుదర్శన్ రావు నిత్యం ప్రజలతో ఉంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించేవారని ఆయన ప్రజల్లో చిరస్మరణీయుడని చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, సుదర్శన్ రావు కుమారుడు అభిలాషరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రమేష్, కుట్టిముక్కల వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు నరసింహ ముదిరాజ్, గజ్జల నగేష్, కపిల్ రాజు నేత, మాచర్ల భద్రయ్య, సునీల్ రెడ్డి, విజయ్ కుమార్, రామ్మోహన్ రావు, నజీర్, సిహెచ్. అనిల్ రావు, శ్రీధర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి!!

- పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం అంగన్వాడి కేంద్రంలో మాత్రలు
- కన్నూరి సతీష్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్

పెద్దపల్లి/ రామగుండం: జూన్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి అని సూచించారు రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు డివిజన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆల్బెండొజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....నులిపురుగుల వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక సమస్యలు వస్తాయన్నారు. వాటిని అరికట్టేందుకు వైద్యసిబ్బంది ద్వారా ప్రభుత్వం ఈ మాత్రలు పంపిణీ చేస్తున్నదని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఈ మాత్రలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్రీదేవి, ఏఎన్ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

“ పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయించండి”.

– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్20 (వార్తాప్రభ): ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆమనగల్ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర)పాఠశాలలో ఎంఎల్ఏ, విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని ఎమ్మెల్యే కసిరెడ్డి ఆదేశించారు.కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను నాయక్.జిల్లా మెడికల్ అధికారి మండల ఎంపీపీ అనితవిజయ్ ,వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి.మాజీ వైస్ ఎంపీపీ నారాయణ.ఏంఈఓ సర్ధార్ నాయక్.మున్సిపాలిటీ కమిషనర్ వసంత రెడ్డి.పాఠశాల ప్రధానోపాధ్యాడు పాండు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పరిక్షిత్ నరేంద్ర. నాగరాజు .డి.ఎల్.ఓ అరుణ కుమారి.హెచ్.ఈ.ఓ తిరుపతి రెడ్డి మరియు ఆసుపత్రి సిబ్బంది. పాఠశాల ఉపాధ్యాయులు మరియు నాయకులు మెకానిక్ బాబా.విజయ్ రాథోడ్.తాళ్ళ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుడు ఐటిఐ కేంద్రాలు... మరింత టెక్నాలజీతో ఇప్పుడు ఏటీసీ కేంద్రాలు..

- కెసిఆర్ కు న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం నమ్మకం ఉన్నా జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ ముందు హాజరు కావాలి...
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్.

కూకట్ వల్లి, జూన్ 20 (వార్తాప్రభ):గాంధీ భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంకేతిక నైపుణ్యాల కోసం ఐటిఐలను ఏటిసిలుగా మార్చడానికి రెండువేల మూడువందల కోట్ల రూపాయలు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, కాల్వ సుజాత గుప్తా తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు హైదరాబాద్ కి ఏ జిల్లా నుంచి ఎవరు వచ్చినా ఐటీఐ సర్టిఫికెట్ ఉంటే ఏ కంపెనీలో అయినా ఉద్యోగం దొరికేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఐటీఐ లు నిరుపయోగంగా మారాయని, ఐటీఐ ల్లో నేర్పించే నైపుణ్యాలు విద్యార్థులకు ఉపయోగం లేకుండా పోయాయని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని సాంకేతిక, పారిశ్రామిక నగరంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇప్పుడు చాలా రోజుల తరువాత మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ ఐటీఐలకి పునర్వైభవం తీసుకురావాలని మన ప్రియతమ ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో రెండువేల మూడువందల కోట్ల రూపాయలు కేటాయించి భవిష్యత్ తరాలకి, విద్యార్థులకి మంచి భవిష్యత్ ఇవ్వాలని మంచి నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. హరీష్ రావు తప్పులు మాట్లాడుతున్నారని, చంద్రబాబుని చూసి నేర్చుకోండి అని హరీష్ రావు మాట్లాడే మాటలకి కొంచమైనా విజ్ఞత ఉందా అని ప్రశ్నించారు. పది సంవత్సరాలు మంత్రిగా ఉండి ఈ రాష్ట్రాన్ని ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన హరీష్ రావు కెసిఆర్ ఘనత అన్నారు. కెసిఆర్ 3 రూపాయల 4 రూపాయల లోపు వచ్చే విద్యుత్ ని 6 రూపాయల పెట్టి కొని, ఎనభైతొమ్మిది వేల కోట్ల రూపాయల నాశనం చేసారని డిస్కంలన్నింటిని అప్పుల పాలు చేసారని అన్నారు. కెసిఆర్ మీరు తప్పు చేయకపోతే మీరు ఎటువంటి అవినీతికి పాలుపడకపోతే మీరు నిజాయితీగా చేసి ఉంటే మీకు న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం నమ్మకం ఉన్నా జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ ముందు హాజరు కావాలని డిమాండ్ చేసారు.

జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో.కలెక్టర్ రాజర్షి షా.

అదిలాబాద్ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి).స్థానిక సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి రాజర్షి షా పాల్గొని విద్యార్థినులకు మాత్రలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగుల నివారణ కొరకు వేయడం జరుగుతుందని , తప్పనిసరిగా ఆహారం తీసుకున్న తర్వాత ఈ వయసు పిల్లలు మాత్రలను వేసుకోవాలని, మాత్రలు వేసుకున్న తర్వాతా చప్పరించి మింగాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మరియు స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ ఏపీ సచివాలయంలో భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బి.సి.నేత పెద్దిబోయిన శ్రీనివాసయాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలపుతున్న చిత్రం
వార్త ప్రభ, అమరావతి

సమన్యాయం చేయాలని విజ్ఞప్తి

- జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు ఎన్ సూరిబాబు

విస్సన్నపేట జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీజీ ఆశీస్సులతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి సహాయ సహకారాలతో టిడిపి జనసేన ఉమ్మడి ఎన్డీఏ పార్టీల గెలుపు జరిగిందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నిగామాను సూరిబాబు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవం రాజకీయ చతురత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చరిష్మా ప్రతి పార్టీ కార్యకర్త అహర్నిశలు కృషి చేశారని ఆయన అన్నారు. నామినేటెడ్ పోస్టులలో సమ న్యాయం చేయాలని వినమ్రతతో కూడిన విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

ఘనంగా కొల్లు రవీంద్ర జన్మదినోత్సవ వేడుకలు!!!

మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) మచిలీపట్నం గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల, జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోనే సెంటర్ లో వడ్డెర యువసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వడ్డెర నాయకులు మాట్లాడుతూ బందరు లో సంచార జాతుల సామాజిక వర్గానికి వెన్నంటే ఉండి అహర్నిశలు ప్రజలభివృద్ధికి తోడ్పడుతూ ఉన్న ఏకైక నాయకుడు కొల్లు రవీంద్ర అని అన్నారు. కొల్లు రవీంద్ర నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని మనసారా కోరుకుంటు దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం కేకు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మంత్రి కొల్లు రవీంద్రకు వడ్డెర ప్రజల తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పల్లపాటి సుబ్రమణ్యం, జనసేన నాయకుడు వికృతి శ్రీనివాస్ (కొరియర్ శీను)వడ్డెర సాధికార సమితి పార్లమెంటు అధ్యక్షులు వేముల దుర్గారావు, శివరాత్రి నాగరాజు, వీరబాబు,రాంబాబు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి ఇంట్లో దొంగతనం చేసిన దుండగులు

కాళ్లు, చేతులు కట్టేసి వృద్ధురాలిని హింస పెట్టి ఇంట్లో దొంగిలించిన దుండగులు



కలువాయి, మే 20 (వార్తప్రభ): నెల్లూరు జిల్లా కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధ మహిళను కాలు,చేతులు కట్టేసి బంగారు ఆభరణాలు గుర్తు తెలియని దుండగులు దొంగిలించిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.. కుల్లూరు గ్రామానికి చెందిన మలే పెంచలమ్మ (65) సంవత్సరాలు అనే మహిళ కుల్లూరు గ్రామంలో నివాసిస్తుంది. ఇంట్లో మహిళ ఒక్కటే ఉండడం గమనించిన దుండగులు బుధవారం అర్ధరాత్రి తర్వాత మహిళ ఇంట్లో కి ప్రవేశించి నిద్రిస్తున్న మహిళ పై దాడి చేసి కాలు, చేతులు కట్టేసి మహిళ మెడలో ఉన్న బంగారు సరుడు, బంగారు గాజులు దోచుకొని వెళ్లారు. మహిళ అరుపులతో చుట్టుప్రక్కల జనాలు వచ్చే లోపు దుండగులు పరారయ్యారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

పాలీసెట్ 2024 కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

కోరుట్ల జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి): పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో చేరుటకై పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాసిన వారికి తేదీ 20- 6- 2024 నుండి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైందని కోరుట్ల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎం. రామప్రసాద్ తెలిపారు..పాలీసెట్ 2024 లో క్వాలిఫై అయిన విద్యార్థులు తేదీ 22- 6- 2024 నుండి 25- 6- 2024 వరకు జరిగే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం తేదీ 20 -6- 2024 నుండి 24 -6 -2024 వరకు ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చునని కోరుట్ల పాలిటెక్నిక్ కళాశాల ఏరియా అయినా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుంద

నిజాల నిప్పు కణికలు

కలహాలతో నెమ్మది
సదనంలో పోతుంది
కలసివుంటే మంచిది
బలం చేకూరుతుంది
మహిళలుంటే దీవెన
ఇల్లు స్వర్గమవుతుంది
మమకారాల వంతెన
బంధం బలపడుతుంది
క్షమాగుణమే గొప్పది
చెలిమి కలిమి పెరుగుతుంది
ప్రతీకారం చెడ్డది
చెరుపు దాపురిస్తుంది
అబద్ధం విషతుల్యం
నమ్మకాన్ని హరిస్తుంది
సత్యమే అమూల్యం
ఎప్పుడైనా గెలుస్తుంది

-గద్వాల సోమన్న,
9966414580

సంకేపల్లి ప్రాథమిక పాఠశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ

వేములవాడ, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) వేములవాడ మండలం సంకేపల్లి గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎంపిటిసి ల ఫోరమ్ అధ్యక్షులు బుర్ర లహరిక-శేఖర్ గౌడ్ జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా ఆల్ బెండజోల్ మాత్రల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మల్లారెడ్డి, ఏఎన్ఎం సంధ్య, ఆశవర్కర్ మచ్చ రేణుక, వీవో నాగుల రమ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లలలో రక్త హీనత, పోషకాహార లోపం నివారణ కొరకు ప్రతి ఒక్కరు సంవత్సరం పిల్లల నుండి19 సంవత్సరాల వయసు వరకు ప్రభుత్వం ఉచితంగా అందించే ఆల్ బెండజోల్ మాత్రలను తప్పకుండా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు

ఘనంగా నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు

కాకినాడ,జూన్ 20 (వార్తాప్రభ) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పుట్టిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు, ఉపాధ్యక్షులు చెరుకూరి సాయిరాం వర్మ, గౌరవ అధ్యక్షులు చుంద్రు వీర్రాజు చౌదరి, అధికార ప్రతినిధి ఉప్పుమురళీకృష్ణ, మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మ కుమారి తదితరులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రమంతట లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంత చెరువు పాఠశాలలో ప్రారంభించారు. ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో అభిమానులు మధ్య కేకు కోసి సందడి చేశారు. పేద మహిళలకు బియ్యం, చీరలు పంపిణీ చేసి భారీ ఎత్తున పేదలకు అన్నదానం నిర్వహించారు. నెల్లూరు జిల్లా వాస్తవ్యులు ఉప్పు మురళీకృష్ణ నూజివీడు ఫౌండేషన్ నియోజకవర్గం అధ్యక్షులు పూజారి జగన్నాథరావు ఆధ్వర్యంలో పలువురు ఫౌండేషన్ లో చేరారు. ప్రత్తిపాడు నియోజకవర్గం ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ తనయుడు జితేంద్ర శివప్రసాద్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండపాక వీర వెంకట సత్యనారాయణ,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రమణ, అడపా జగదీష్,మండపాక నాగబాబు,వనిమిశెట్టి సుబ్బారావు, కర్రి వీరబాబు, మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు పూల సాయి కిరణ్, నూజివీడు నియోజకవర్గం అధ్యక్షులు పూజారి జగన్నాథరావు,బత్తుల ప్రసాద్, బాల చెరువు సెంటర్ ఆటో యూనియన్ పోలిశెట్టి బూరయ్య, సర్కిల్ ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు,జూన్ 20 (వార్తాప్రభ) : జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన ప్రత్తిపాడు నియోజకవర్గ సభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా తనయుడు సాయి తర్షిత్,కుమార్తె సత్య మాధురి కుటుంబ సభ్యులు

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి - టిడిపి నాయకులు

- తెలుగుదేశం నాయకులకు వెలుగు సిబ్బంది సన్మానం,,,,

నందవరం,జూన్ 20 (వార్తాప్రభ) : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధానకర్తలు ఉద్యోగస్తులు కావున విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా అంకితభావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలుగుదేశం నాయకులు నాగరాజు గౌడ్, దేశాయి మాధవరావు దేశాయి,దేశాయి గురు రాజారావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పుష్పావతి లు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన నందవరం వెలుగు సిబ్బంది నందవరం మండల తెలుగుదేశం నాయకులు దేశాయి గురు రాజారావు, దేశాయి మాధవరావు, నాగరాజ్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పుష్పావతి లను కలిసి బొక్కెన, శాలువా పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగు సిబ్బంది సమస్యలు ఉన్నయెడల తమ దృష్టికి తెస్తే తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దేశాయి మాధవరావు, దేశాయి గురు రాజారావు ,నాగరాజ్ గౌడ్ ,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పుష్పవతి, వెలుగు సిబ్బంది అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ చిన్న వీరన్న, సీసీలు జనార్ధన్, షబానా ,గ్రామైక్య సంఘ సహాయకులు(వి ఓ ఏ) శారదా దేవి, ఆనందు, భాగ్యమ్మ ,ఆదిలక్ష్మి ,సురేష్ త్రివేణి, గాయత్రి, నాగరత్నమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండల రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా రెవిన్యూ దినోత్సవం

కృత్తివెన్ను,జూన్ 20 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వం చే రెవెన్యూ దినోత్సవ కార్యక్ర మాలను ప్రతి సంవత్సరం జూన్ నెల 20వ తేదీన నిర్వహించాల్సిందిగా జారీ చేయబడిన జీవోను అనుసరించి కృత్తివెన్ను మండల రెవెన్యూ కార్యాలయం నందు ఈరోజు ఘనంగా రెవిన్యూ దినోత్సవ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ సుందర్ సింగ్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు అడిషనల్ సి సి ఎల్ ఎ మరియు సెక్రటరీ అయిన ఎన్ ప్రభాకర్ రెడ్డి ఐఏఎస్ వారి ఉత్తర్వులు అనుసరించి రెవిన్యూ దినోత్సవాన్ని జరుపుతున్నామని, మండల పరిధిలోగల భూ వివాదాల పరిష్కారాలకు మార్గం సుగమం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, సీనియర్ ప్రభుత్వ రెవిన్యూ ఉద్యోగులకు మరియు పదవీ విరమణ గావించిన ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన సేవలు,సదుపాయాలు కల్పించేందుకు, సహాయ సహకరలు వుంటాయని తెలిపారు. అంతేకాక మండల పరిధిలో గల ఇళ్ల స్థలాలు,వ్యవసాయ ఆధారిత భూములవివరాలు, అడంగల్, ఎండోమెంట్, వక్ఫ్ రూములు తదితర అన్ని రకములైన భూ వివరాలను రెవిన్యూ సిబ్బంది వారు రికార్డుల్లో కట్టుదిట్టంగా భద్రపరచి ఉన్నారని, ఏవైనా సందేహాలు,ఉన్నట్లయితే సంబంధిత విఆర్వోలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా తాసిల్దార్ కోరారు. మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించేటట్లుగా సూచనలు చేయవలసిందిగ సభకు వచ్చిన రైతులను, గ్రామస్తులను ఉద్దేశించి మండల తాసిల్దార్ కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సుందర్ సింగ్ తో పాటు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, మరియు మండల పరిధిలో గల వీఆర్వోలు పాల్గొన్నారు.

నూజివీడులో సంక్రాంతి నాటికి కనీసం వెయ్యి టిడ్కో ఇళ్ళు లబ్దిదారులకు అందజేత

- టిడ్కో ఇళ్ల సముదాయాన్ని సందర్శించిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖామంత్రి కొలుసు పార్థసారథి

ఏలూరు/నూజివీడు, జూన్ 20 (వార్తాప్రభ) : విశాలదృక్పథం, దూరదృష్టి లేని నాయకత్వం ఉంటె రాష్ట్రం ఏ విధంగా నాశనం అవుతుందో టిడ్కో ఇళ్ళు పూర్తి కాకపోవడమే నిదర్శనమని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక ఎం.ఆర్. అప్పారావు కాలనీలోని టిడ్కో ఇళ్లను గురువారం అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు పట్టణంలో అర్హులైన లబ్దిదారులకు సంక్రాంతి నాటికి కనీసం వెయ్యి టిడ్కో ఇళ్లను అందిస్తామన్నారు. 2019 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం నిరుపేదలకు పక్కా గృహాలు అందించాలన్న లక్ష్యంతో విశాలమైన టిడ్కో ఇళ్లను నిర్మించిందని, వాటిలో చాలా వరకు 90 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన చిన్న చిన్న పనులు పూర్తిచేసి లబ్దిదారులకు అందజేయవలసి ఉండగా, గత ప్రభుత్వం ఈ విషయంను అలక్ష్యం చేసిన కారణంగా లబ్దిదారులు ఎంతో నష్టపోయారన్నారు. ప్రభుత్వం ఖర్చు పెట్టిన ధనానికి ఒక అర్థం కలగాలి కానీ, కేవలం కుటిల, పరిపక్వము లేని ఆలోచనల కారణంగా దాదాపు పూర్తి అయిన టిడ్కో వదిలివేయడం మూలంగా వందల కోట్ల రూపాయల ప్రజాధనం నష్టం కలిగిందన్నారు. టిడ్కో ఇళ్ల విషయంలో ఏమి తప్పు ఉందని, ఎందుకు ఆపేశారని గత పాలకులు సహేతుకమైన కారణం చూపించలేకపోయారన్నారు. కేంద్రం నిధులను దారి మళ్లించి లబ్దిదారులను బ్యాంకర్లు ద్వారా అవమానానికి గురి చేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం టిడ్కో లబ్దిదారులను బ్యాంకర్లు రుణ చెల్లింపులకు వత్తిడి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా రెండు సంవత్సరాలుగా వడ్డీ లబ్దిదారులు చెల్లించాలా, లేదా ప్రభుత్వం చెల్లించాలా అనే మీమాంస ఏర్పడిందన్నారు. ఏ రంగం తీసుకున్న గత ప్రభుత్వం అధోపాలు చేసిందన్నారు. ఆనాటి నాయకుల స్వంత ఆలోచనలకే మొగ్గు చూపారే కానీ, రాజ్యాంగబద్ధంగా గాని, చట్టబద్ధంగా గాని వ్యవహరించకుండా ప్రజల ఉపయోగం కోసం పనిచేయలేదన్నారు. కేంద్రం వివిధ పథకాలకు నిధులు సమకూరిస్తే వాటిని గత ప్రభుత్వం పక్కదారి పట్టించడంపై కేంద్రం అసహనం వ్యక్తం చేయడం, పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవచ్చన్నారు. సంబంధిత నిధులను ఆయా శాఖలకు మళింపు చేసిన కారణంగా ఈరోజు 7 శాతం పీనల్ వడ్డీ చెల్లించవలసిన దౌర్భాగ్యమ్ ఏర్పడిందన్నారు. అయితే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తాము ఏ విధంగానైనా టిడ్కో ఇళ్లను లబ్దిదారులందరకూ ఏడాదిన్నర కాలంలో పూర్తిచేసి అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఎల్ అండ్ టి కంపెనీతో సంప్రతించడం జరిగిందని, వారు ఇళ్లను పూర్తిచేసేందుకు సుముఖంగా ఉన్నారని మంత్రి వెల్లడించారు. మొత్తం 2640 ఇళ్లకు గాను సంక్రాంతి నాటికి కనీసం వెయ్యి ఇళ్ళు పూర్తి లబ్దిదారులకు అందిస్తామనే భరోసాను మంత్రి అందించారు. మంత్రి వెంట టిడ్కో ఇళ్ల పీడీ బి. చిన్నోడు, డీఈ శాంతకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డెమొక్రటిక్ పి ఆర్ టి యు నూతన కార్యవర్గ ఎన్నిక

- నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన డెమోక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను

జి.కొండూరు,జూన్ 20 (వార్తాప్రభ) : డెమోక్రటిక్ పి ఆర్ టి యు జి.కొండూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం సాయంత్రం ఎన్నుకున్నారు.ఎన్టీఆర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా వేములకొండ రామారావు,ఎన్టీఆర్ జిల్లా మహిళా కార్యదర్శిగా నడకుదుటి వరలక్ష్మి జి.కొండూరు మండల శాఖ గౌరవ ధ్యక్షుడిగా వేములకొండ నరసింహారావు అధ్యక్షుడిగా రావూరి డేవిడ్ రాజు, ప్రధాన కార్యదర్శిగా దూళిపాళ్ల పూర్ణచంద్రరావు ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి.కొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డి శ్రీను ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆయన నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం శ్రీను మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తూ విద్యార్థులకు ఆదర్శవంతంగా నిలవాలన్నారు.అలాగే 117 జీవో ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెమొక్రటిక్ పిఆర్టియు కడప జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ జిల్లాకే ఆదర్శవంతంగా ఇక్కడ ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్ పాష మాట్లాడుతూ ఉపాధ్యాయులకు నిరంతరం సేవ చేయడమే డెమొక్రటిక్ పిఆర్టియు లక్ష్యం అనిఅన్నారు.ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పిల్లల బడి నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి పాఠశాలలను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, వాసు, కిరణ్, కిషోర్ రంజిత్,మాల్యాద్రి,రాజ్ కుమార్,విజయ్ బి.ఎస్. ఆర్.కె ప్రసాద్,వెంకటరావు, సురేష్,సత్యవాణి, ధనలక్ష్మి,లిల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి మెట్టు నడక మార్గంలో స్కాన్ చేసిన టోకెన్లు ఉంటేనే శ్రీవారి దర్శనం : టీటీడీ

చంద్రగిరి,జూన్ 20 (వార్తాప్రభ) : శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులు మెరుగైన సౌకర్యం కోసం టీటీడీ శ్రీవారి మెట్టు మార్గంలో 1200వ మెట్టు వద్ద దివ్య దర్శనం టోకెన్ స్కానింగ్‌ను పునఃప్రారంభి ంచింది. ఇందుకు సంబంధించిన ట్రయల్ రన్ గురువారం నిర్వహించారు. శ్రీవారి మెట్టు వద్ద దివ్య దర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులు శుక్రవారం నుండి విధిగా 1200వ మెట్టు వద్ద స్కానింగ్ చేయించుకోవాలి. లేకుంటే గతంలో ఆచరణలో ఉన్నట్లుగా దివ్య దర్శనం టోకెన్లు కలిగి స్కాన్ చేసుకోని భక్తులను దర్శన క్యూ లైన్లలో అనుమతించరు. కావున భక్తులు ఈ మార్పును గమనించి తదనుగుణంగా దర్శనానికి రావాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

సమాజ హితం కొరకు జర్నలిజం అడుగులు వేయాలి

హెన్ ప్రాజెక్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎన్.మూర్తి.

కాకినాడ,జూన్ 20 (వార్తాప్రభ) : జర్నలిజం విద్యార్థులు నైతిక విలువలు కలిగిన కలం యోధులుగా తయారవ్వాలని ఆకాంక్షించారు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ ప్రాజెక్టు స్టేట్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎన్.మూర్తి. కాకినాడ పి.ఆర్.ప్రభుత్వ కళాశాల జర్నలిజం విద్యార్థులు రేడియో అల 90.8 ఎఫ్.ఎం సంస్థ లో మూడు నెలలపాటు వృత్తి నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమానికి డి.ఎన్.మూర్తి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికేట్ లను ప్రధానం చేసారు.

వి .కె .ఆర్ లో ఉత్సాహంగా మెగా జాబ్ మేళా...

గన్నవరం,జూన్ 20 (వార్తాప్రభ) : గన్నవరం మండలం కేసరపల్లి విమానాశ్రయం ఎదురుగా ఉన్న వి.కే. ఆర్ కళాశాలలో గురు వారం మెగా జాబ్ మేళా ఉత్సాహంగా జరిగింది. రాష్ట్రంలోని పేరొందిన 15 సంస్థ లకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యులు జరిపారు. 480 మంది యువతి, యువకులు పాల్గొన్నారు. 125 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ...యువతి, యువకులు వ్యక్తిగత స్కిల్స్ ను పెంచుకుంటే పేరుంది నా కంపెనీల్లో ఉద్యోగాలు పొందడం సులభం అవుతుందన్నారు. చదువు కేవలం విజ్ఞానానికి ఉపయోగపడుతుందని, వ్యక్తిగత సామర్థ్యాలను పెంపొందించుకోవడం వల్ల మంచి ఉద్యోగం పొందడంతో పాటు ఆర్థికంగా ఎదగడానికి వీలుంటుందన్నారు. కళాశాలలో చదువుకొని ఇంటర్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులతో పాటు, బయట చదువుకొని ఖాళీగా ఉన్న యువతి యువకులకు ఉద్యోగాల కల్పనకు జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిభ కలిగిన వారికి ఉద్యోగ అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జాబ్ మెళ్లా ప్రతినిధి అరవింద మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్లో యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. యువశక్తిని ఉపయోగించుకోవడానికి అనేక కంపెనీలు, ప్రైవేట్ సంస్థలు ముందుకు వస్తున్నాయని చెప్పారు. ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. యువకులు సాఫ్ట్వేర్ రంగంలో తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకుంటే ఉద్యోగం పొందడం చాలా సులభమ న్నారు. మంచి వేతనం కూడా లభిస్తుందన్నారు. పేరొందిన కంపెనీలో ఉద్యోగం చేయడం వల్ల సర్వీసుతో పాటు పనిపై అనుభవం వస్తుందన్నారు. డెక్కన్ కెమికల్స్, ఐసీఐసీ బ్యాంకు, యాక్సిస్ బ్యాంక్, ఫోక్సకాన్, హెూండై, ఆల్ స్టోడం, రాకమెన్ ఇండస్ట్రీస్, డైకిన్, సన్ గవ్ కంపెనీలతో పాటు మరో 10 కంపెనీలు పాల్గొన్నాయని ఆయన తెలిపారు. జాబ్ కి సెలెక్ట్ అయినవారికి వేతనం 15వేల నుంచి 20 వేలు వస్తుందన్నారు. అనుభవం పెరిగిన తర్వాత వేతనం మరింత పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ పాల్గొన్నారు.

తులసి ఆకులు తింటే హైబీపి తగ్గుతుందా..

వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు

హైబీపి ఉంటే చాలు.. ప్రాణాంతక సమస్యలకి మనం దారి ఇచ్చినట్లే. దీనిని కంట్రోల్ చేసుకోవడం చాలా ముఖ్యం. అందుకోసం ఏ ఆయుర్వేద మూలికలు హెల్ప్ చేస్తాయో తెలుసుకోండి. హైబీపి రావడానికి చాలానే కారణాలు ఉన్నాయి. వర్కౌట్ చేయకపోవడం, నాన్‌వెజ్ ఎక్కువగా తినడం కెఫిన్ డ్రింక్స్ తీసుకోవడం, ఆల్కహాల్.. ఇలా చాలానే ఉన్నాయి. ఇవే కాకుండా షుగర్ ఉన్నవారికి, అధిక బరువు ఉన్నవారు కూడా హైబీపితో బాధపడతారు. అలాంటి వారు. దీనిని కంట్రోల్ చేయడం గురించి ఆలోచించాలి. అందుకోసం కొన్ని మూలికలు తీసుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.

ఉసిరి.. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. రోజుకి ఓ ఉసిరిని తింటే హైబీపి కంట్రోల్‌లో ఉంటుంది. ఇందుకోసం ఉసిరిని చిన్న ముక్కలుగా చేసి తినొచ్చు. లేదా పచ్చడిలా నూరి తినొచ్చు. గోరువెచ్చని నీటిలో ఉసిరి రసాన్ని కలిపి తేనె కలిపి తాగొచ్చు. దీని వల్ల హైబీపి కంట్రోల్ అవుతుంది. జుట్టు, చర్మానికి కూడా మంచిది.

బ్రాహ్మి ఆకులు.. ఇది కూడా చక్కని మూలిక అని చెప్పొచ్చు. దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. ఆయుర్వేదం ప్రకారం.. దీనిని తీసుకోవడం వల్ల హైబీపి తగ్గుతుంది. అయితే, ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడానికి మాత్రం మరిన్ని పరిశోధనలు అవసరం.

తులసి.. తులసిలోనూ ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇన్ఫెక్షన్‌ని దూరం చేసే గుణం తులసికి ఉంది. ఇందులోని యూజినాల్ అనే రసాయనం వాసోకాన్‌స్ట్రక్టర్స్‌తో పోరాడి రక్తపోటుని తగ్గిస్తుంది. ఇందుకోసం తులసి ఆకులని నేరుగా నమలొచ్చు. లేదా టీలా చేసి తాగొచ్చు. దీని వల్ల రక్తపోటు కంట్రోల్ అవుతుంది.

అశ్వగంధ.. అశ్వగంధ.. ఇది పవర్‌ఫుల్ హెర్బ్. రక్తపోటుని తగ్గిస్తుంది కూడా. హైబీపి అనేది ఒత్తిడి కారణంగా వస్తుంది. అయితే, అవ్వగంధ తీసుకున్నప్పుడు ఒత్తిడి తగ్గుతుంది. రక్తపోటు కూడా తగ్గుతుంది. అందుకోసం అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు. అశ్వగంధలోని అడాప్టోజెన్‌లు రక్తపోటుని తగ్గిస్తుంది.

దాల్చిన చెక్క.. దాల్చిన చెక్క తీసుకుంటే షుగర్ ఉన్నవారికి మంచిది. అదే విధంగా హైబీపిని కూడా కంట్రోల్ చేస్తుంది. దీనిని ఆయుర్వేదంలో అనేక సమస్యలకి పరిష్కారంగా వాడతారు. దీనిని ఫుడ్‌లో చేర్చుకోవచ్చు. లేదా టీలా కూడా తాగొచ్చు.

వెల్లుల్లి.. వెల్లుల్లిని కూడా వంటల్లో ఎక్కువగా వాడతాం. దీనిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం గుండెకి మంచిది. రక్తనాళాలను సడలించి హైబీపిని కంట్రోల్ చేస్తుంది.

ఇలా చేస్తే జుట్టు రాలడం తగ్గి పొడుగ్గా పెరుగుతుంది..

ప్రజెంట్ చాలా మంది ఫేస్ చేసే ప్రాబ్లమ్ హెయిర్ లాస్. దీనికి అనేక కారణాలున్నాయి. అవేంటి.. వాటిని ఎలా సాల్వ్ చేయాలో తెలుసుకోండి.జుట్టు రాలిపోవడానికి ముఖ్యకారణం బలహీనమవ్వడమే. దీనికి చాలా కారణాలున్నాయి. మనం తినే ఆహారం, జుట్టుపై కెమికల్స్ వాడడం, హార్మోన్ల సమస్యలు ఇలా ఎన్నో కారణాలు ఉన్నాయి. వీటిలో కొన్ని తెలుసుకుని వాటిని ఎలా సాల్వ్ చేయాలో తెలుసుకోండి.

రోజూ తలస్నానం.. తలస్నానం రోజూ చేయడం జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తుందనుకుంటారు చాలా మంది. కానీ, అందులో ఏ మాత్రం నిజం లేదు. దీని వల్ల జుట్టులోని సహజ నూనెలు తగ్గి జుట్టు పొడిబారుతుంది. కాబట్టి, వారానికి రెండు మూడ్రోజులు చేయడం మంచిది.

షాంపూ.. అదే విధంగా, షాంపూని ఎక్కువసార్లు, ఎక్కువపరిమాణంలో వాడొద్దు. కేవలం తలకి మురికి పట్టిందనుకున్నప్పుడు, తలకి నూనె రాసినప్పుడు మాత్రమే వాడాలి. అదీ కూడా తక్కువ పరిమాణంలో దీని వల్ల డ్రైనెస్ తగ్గుతుంది. జుట్టుకి మంచి షైన్, వాల్యూమ్‌ని ఇస్తుంది. షాంపూ వాడాక కండీషనర్ వాడడం మరిచిపోవద్దు.

డైట్.. జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఫుడ్ తీసుకోవాలి. మరీ ముఖ్యంగా, ప్రోటీన్ ఐరన్ తీసుకోవాలి. అదే విధంగా బయోటిన్ జుట్టుని ఆరోగ్యంగా చేస్తుంది. గుడ్లు, నట్స్, చేపలు తినడం వల్ల జుట్టు పెరుగుతుంది. ఇవన్నీ జుట్టుని పొడుగ్గా పెంచే ఫుడ్స్.

నూనె.. అదే విధంగా ఎక్కువగా నూనె రాయడం కూడా మంచిది కాదు. తలస్నానం చేసే ముందు హెయిర్ ఆయిల్ వాడండి. అంతేకానీ, తలపై ఎప్పుడు నూనె ఉంటే చుండ్రు వంటి సమస్యలొస్తాయని గుర్తుపెట్టుకోండి.

ఖరీఫ్ సీజన్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) : గుడివాడ లోని తన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్, డ్రైనేజీ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్లో ప్రతి ఎకరం తడిచేలా తీసుకోవాల్సిన చర్యలపై.. ఎమ్మెల్యే రాము అధికారులను ప్రశ్నించారు. ఈ క్రమంలో గుడివాడ నియోజకవర్గం పరిధిలోని పంట కాల్వల్లో 10 చోట్ల వర్కులు చేయాల్సి ఉందని ఇరిగేషన్ డి.ఈ. భరత్ తెలుపగా, 26 చోట్ల వర్కులు చేయాల్సి ఉందని డ్రైనేజీ డి.ఈ. గణపతి ఎమ్మెల్యే రాముకు తెలిపారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ పనులు ప్రారంభం కావడంతో సమయం మించకముందే.. అధికారులందరూ పూర్తిస్థాయిలో అంచనాల రూపొందించి.. ప్రపోజల్స్ అందజేస్తే.. ఇరిగేషన్ మంత్రిత్వ స్వయంగా మాట్లాడి నిధులు మంజూరు చేయించి.. షార్ట్ టెండర్ల ద్వారా త్వరగతిన పనులు మొదలయ్యేలా చూస్తానని.. నిర్లక్ష్యానికి తావు లేకుండా రైతులకు సాగునీరు అందించడంలో అధికార యంత్రంగమంతా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎంత మేలు చెయ్యగలం.. ఇబ్బందులు లేకుండా సాగు నీరు అందించడంపై తీసుకోవాల్సిన చర్యల విషయమే నేడు రివ్యూ సమావేశం నిర్వహించామన్నారు. టెండర్ల ద్వారా పనులు చేయాలంటే ఆలస్యం అవుతుందని, షార్ట్ టెండర్ల ద్వారా కాల్వలు.. డ్రైన్లలో త్వరగతిన పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. సకాలంలో వర్షాలు కురవకపోయినా.. వచ్చే కొద్దిపాటి నీరును రైతుల పొలాలకు చేరేలా అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఈ రివ్యూ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మాకరరావు, జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నందివాడ తాసిల్దార్ నాగరాజు నాయక్, డిప్యూటీ తాసిల్దార్లు కనకదుర్గ, మల్లిక, లోకరాజు, ఆర్.ఐ నాగబాబు, ఎండిఓ నాగేశ్వరరావు, కైకలూరు ఇరిగేషన్ డి.ఈ.ఈ. విశ్వ కుమార్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల ఏ.ఈ.ఈ. లు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఎమ్మెల్యే వెనిగండ్ల అండ



గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) : తనకు అభినందనలు తెలుపుదానికి వచ్చేవారు పూలదండలు బొకేలకు బదులుగా పుస్తకాలు పెన్నులు తీసుకురావాలని ఇటీవల వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో వెనిగండ్ల రాము విజ్ఞప్తి మేరకు దాదాపుగా 400 పుస్తకాలు వచ్చాయి. వాటన్నిటిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇవ్వాలని వెనిగండ్ల రాము సూచించారు. వెనిగడ్ల రాము గారి సూచనలు మేరకు ఆయన సోదరుడు వెనిగండ్ల రామకృష్ణ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు 60 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు పుస్తకాలు చొప్పున 300 పుస్తకాలను వన్ టౌన్ సీ.ఐ. ఇంద్ర శ్రీనివాస్ తో కలిసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

వైసీపీ నాయకులపై మాజీ వాలంటీర్ల పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు : వైసీపీకి చెందిన కొంత మంది నాయకులు తమను బలవంతంగా వాలంటరీ పోస్టులకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేశారని మాజీ వాలంటీర్లు గురువారం 1టౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ వాలంటీరులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమపై వత్తిడి తెచ్చి తమను రాజీనామాలు చేయించిన నాయకులు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని, ఈ క్రమంలో ప్రభుత్వం మాకు న్యాయం చేయాలనీ, పలువురు మాజీ వాలంటీర్లు వాపోయారు.

రామోజీరావు మరణం పాత్రికేయ రంగానికి తీరనిలోటు

హనుమాన్ జంక్షన్,జూన్ 20 (వార్తాప్రభ) : పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మీడియా మొగల్ రామోజీరావు మరణం ఆరంగానికి తీరనిలోటని రాష్ట్ర టిడిపి నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రామోజీరావు దశదిన కార్యక్రమం సందర్భంగా రంగన్నగూడెం కమ్యూనిటీ హాల్ లో ఈ రోజు సాయంత్రం రామోజీరావు చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ ఆరాచక, అప్రజాస్వామిక పాలనలో రామోజీరావును ఎన్ని విధాలుగా వేదించినా వాటికి ఎదురొడ్డి నిలిచారే తప్ప, ఎక్కడా వెనక్కి తగ్గలేదని ఆయన విశ్వసించిన సిద్ధాంతాల కోసం చివరి వరకు నిలబడ్డారని, ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన రామోజీరావు ఏరంగంలో అడుగుపెడితే ఆరంగంలో విజయం సాధించడం గొప్ప విషయమని అన్నారు. ప్రజాస్వామ్యం, పౌరహక్కుల కోసం, రామోజీరావు ఆధ్వర్యంలో ఈనాడు పత్రిక తొలినుండి పోరాటం చేసిందని, స్థానిక సమస్యలు వెలికి తీయడంలో ఒక సరికొత్త ఒరవడి సృష్టించిందని అన్నారు. రామోజీరావు ఇచ్చిన స్ఫూర్తితో పత్రికా రంగంలోని యువ జర్నలిస్టులు క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేసి సమాజంలో చెడును తొలగించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎమ్.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎమ్.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య గ్రామ టిడిపి నాయకులు మందపాటి రాంబాబు, కసుకుర్తి వేణుబాబు, కనకవల్లి శేషగిరిరావు, కసుకుర్తి అర్జునరావు, కొలుసు సత్యన్నారాయణ, దేవరకొండ శ్రీనివాసరావు, ఆలపాటి శేషగిరిరావు, మొవ్వ తాతారావు, కనగాల కోటేశ్వరరావు, కసుకుర్తి వెంకట నరసింహారావు, అంగన్వాడి టీచర్ కె. శ్రీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కేసులో జూనియర్ ఎన్టీఆర్‌కు భారీ ఊరట

వార్తాప్రభ సినిమా..

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర చిత్రం చేస్తున్నారు. దీన్ని రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. అందులో మొదటి భాగం సెప్టెంబరు 27వ తేదీన విడుదల కాబోతోంది. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, అనిరుధ్ రవిచందర్ స్వరాలందిస్తున్నారు. మిక్కిలినేని సుధాకర్, నందమూరి కల్యాణ్ రామ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 5న విడుదల కావాల్సిన ఈ సినిమా దసరా సందర్భంగా అక్టోబరు 10కి వాయిదా పడింది. అక్కడి నుంచి రెండు వారాలు ముందుకు జరిగి సెప్టెంబరు 27కు వచ్చింది.

డీఆర్టీ ఉత్తర్వులు కొట్టివేత హైదరాబాద్ జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీలో గతంలోనే స్థలం కొనుగోలు చేసి ఇంటిని నిర్మించుకున్నారు తారక్. ఈ ఇంటి హక్కులకు సంబంధించిన వివాదం కోర్టులో నడుస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసులో యంగ్ టైగర్ కు భారీ ఊరట దక్కింది. ఆ ఇంటిపై బ్యాంకుకు హక్కులు ఉంటాయంటూ డీఆర్టీ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ తారక్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

తాకట్టు పెట్టి రుణం తీసుకున్న సుంకు గీత ఈ పిటిషన్ పై తాజాగా విచారణను చేపట్టిన తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఇరుపక్షాల వాదనలను విని డీఆర్టీ ఆదేశాలను రద్దుచేసింది. అలాగే ఈ కేసుకు సంబంధించి ఇరు పక్షాల వానదలను డీఆర్టీ మళ్లీ వినాలంటూ ఆదేశాలు జారీచేసింది. జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీలో 681 చదరపు గజాల స్థలాన్ని సుంకు గీత నుంచి ఎన్టీఆర్ 2003లో కోనుగోలు చేశాడు. అయితే 1996లోనే ఈ స్థలాన్ని గీత పలు బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణం తీసుకుంది. ఈ రుణాన్ని తిరిగి చెల్లించకపోవడంతో స్థలంపై హక్కులు తమకే ఉంటాయంటూ బ్యాంకులు నోటీసులు జారీచేశాయి. దీనిపై ఎన్టీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుందామనుకుంటుంటే ఇటువంటి న్యాయ సంబంధమైన విషయాలను తమ హీరోను చికాకు పరుస్తున్నాయంటూ తారక్ అభిమానులు సామాజిక మాధ్యమాల్లో కామెంట్లు పెడుతున్నారు.

అరుదైన వ్యాధితో బాధపడుతున్న అనుష్క

హీరోయిన్ అనుష్క శెట్టి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అతి తక్కువ కాలంలోనే అనుష్క తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్నారు. తెలుగులో స్టార్ హీరోలందరితోనూ నటించి ఫుల్ పాపులారిటీని సంపాదించుకుందామె. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూ స్పెషల్ క్రేజ్ తెచ్చుకుంది. ముఖ్యంగా అరుంధతి సినిమాతో అనుష్క రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. తెలుగులో హీరోలతో సమానంగా అనుష్కకు మార్కెట్ ఉందంటే అతిశేయోక్తి కాదు. అయితే గత కొంతకాలంగా అనుష్క సినిమాలు చేయడం తగ్గించేసిందనే చెప్పాలి. జీరోసైజ్ సినిమాతో లావు పెరగిన అనుష్క తరువాత బరువు తగ్గడానికి చాలా ప్రయత్నాలు చేసింది. దాదాపు 100 కేజీలకు పైగా బరువు పెరిగి షాకిచ్చింది. ఆవెంటనే నిశ్శబ్దం సినిమా కోసం బరువు తగ్గి మాములు స్థితిలోకి వచ్చింది. గతేడాది యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో అనుష్క ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. ఆ తరువాత మరే సినిమాను అనుష్క అంగీకరించలేదు. కథ నచ్చితే తప్పిస్తే అనుష్క సినిమా ఒప్పుకోదనే విషయం తెలిసిందే.అయితే తాజాగా అనుష్క తన కొత్త సినిమాపై అఫిషియల్‌గా ఎనౌన్స్‌మెంట్ చేసింది. 'కథానర్' అనే సినిమాలో నటించడానికి అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ సినిమాతో అనుష్క మలయాళ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇండస్ట్రీకి వచ్చిన 19 ఏళ్ళ తరువాత మొదటిసారి మలయాళం సినిమాలో నటించబోతుంది అనుష్క. ఇదిలా ఉంటే అనుష్క ఓ అరుదైన వ్యాధితో బాధపడుతున్నారట.ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఒక్కసారి నవ్వడం ప్రారంభిస్తే అనుష్క చాలా సేపు ఆపకుండా నవ్వుతూనే ఉంటుందట. ఎవరైనా జోక్ చేస్తే చాలు పగలబడి నవ్వుతుందట ఈ అమ్మడు. దాని వల్ల సినిమా షూటింగ్ సమయంలో చాలా ఇబ్బందిపడ్డాను అని చెప్పుకొచ్చింది. నవ్వడం సమస్య ఎలా అవుతుంది అనుకుంటే.. సాధారణంగా మనం ఏదైనా జోక్ వింటే కాసేపు నవ్వుకుంటాం. తర్వాత ఆపేస్తాం. కానీ స్వీటీ విషయంలో అలా కాదంట. పైగా తనకు చాలా త్వరగా నవ్వొస్తుందని చెప్పుకొచ్చింది. ఇది కూడా ఓ వ్యాధిలాంటిదే అని అనుష్కను స్వయంగా చెప్పడం విశేషం.

షూటింగ్‌లో గాయపడిన నటి ప్రియాంక చోప్రా

● ప్రియాంక కీలక పాత్రలో 'ది బ్లఫ్' సినిమా షూటింగ్ ● ఆస్ట్రేలియాలో గాయపడిన ప్రియాంక చోప్రా ● చికిత్స నిమిత్తం సిడ్నీలోని ఆసుపత్రికి తరలింపు

ప్రముఖ సినీ నటి ప్రియాంక చోప్రా షూటింగులో గాయపడ్డారు. ఆమె కీలక పాత్రలో నటిస్తోన్న 'ది బ్లఫ్' షూటింగ్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతోంది. షూటింగ్ సందర్భంగా తాను గాయపడ్డానని చెబుతూ సోషల్ మీడియా వేదికగా గాయానికి సంబంధించిన ఫొటోలను ఆమె షేర్ చేశారు. ఫొటోను చూస్తే ఆమె ముఖం, మెడపై గాయాలు అయినట్లుగా ఉంది. 'వృత్తి జీవితంలో ఎదురయ్యే ప్రమాదం' అంటూ ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

ప్రియాంక గాయపడటంతో చిత్ర బృందం షూటింగ్‌ను నిలిపివేసింది. అయితే, ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టత లేదు. ఆమెను సిడ్నీలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారు.

కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణా జిల్లా నేతలు..

గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) : గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర ఉక్కు మరియు గనుల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకు కృష్ణాజిల్లా బిజేపి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షులు గుత్తికొండ శ్రీరాజబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరువుల బుచ్చిబాబు మరో సభ్యులు రామినేని వెంకట కృష్ణ, జిల్లా ఇన్‌చార్జ్ ఉన్నమళ్ళ కపర్ధి తదితరులు కేంద్ర మంత్రిని కలసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలు, పార్టీ కోసం కష్టించి పనిచేయాలనీ కష్టించి పనిచేసే కార్యకర్తలకు పెద్ద పీట వేస్తామని అందకు ఉదాహరణ తామేనని పేర్కొన్నారు. కార్యకర్తగా భారతీయ జనతాపార్టీలో ప్రస్థానాన్ని ప్రారంభించిన తనకు ఎంపిగా అవకాశం ఇవ్వడమే కాకుండా కేంద్ర మంత్రిగా బాధ్యతలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కేంద్ర కూడా రాష్ట్ర అభివృద్ధికే కృతనిశ్చయంతో ఉందని ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరాన్ని పూర్తి చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

వైసీపీ కార్యకర్తలపై కక్ష సాధింపులు అవివేకం -మాజీ మంత్రి కఠారి

గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) : ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ అనుకులంగా వ్యవహరించిన వారిపై టీడీపీ నాయకులు కక్ష సాధింపు ధోరణి మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ హితవు పలికారు. గురువారం స్థానికంగా ఉన్న భయ్యా వారీ వీధీలోని కఠారి ఈశ్వర్ కుమార్ తన స్వగహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడు తూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో తాను ఏ పార్టీకి అనుకులంగా లేననీ స్పష్టం చేశారు. టీడీపీ అధికారం లోకి వచ్చిన తదుపరి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు తులసీ లు డాక్యుమెంట్ రైటర్ చందరాల హరిరాంబాబు, యార్లగడ్డ మురళీ, జూనియర్ ....తదితరులు ఇతర బి.సి. ఎస్సీలను బెదిరించడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో మీ పార్టీ, మీ పైన అనుచిత వాఖ్యలు, ఇతర చర్యలు వారు నిజంగ చెప్పినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప ఇలా బెదిరించడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి కఠారి పుట్టినరోజు వేడుకలు : మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక భయ్యా వారీ వీధీ లోని కఠారీ స్వగృహంలో అయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణం లోని వైసీపీ, బి.సీ., ఎస్సీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతమైన పరిపాలన అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) : బాధ్యతాయుతమైన పరిపాలన గుడివాడ ప్రజలకు అందించడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ డివిజన్ రెవిన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎన్జీవో హోంలో జరిగిన రెవిన్యూ ఉద్యోగుల దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ అంటే గౌరవం పెరిగేలా.. ప్రజలకు సేవలు అందించాలి. ప్రజలకు మంచి చేసేందుకు నేను చేస్తున్న ప్రయత్నంలో రెవిన్యూ ఉద్యోగులు మద్దతుగా నిలవాలన్నారు. తన కార్యాలయం ప్రజా వేదికలో త్వరలో పబ్లిక్ గ్రీవెన్స్ ప్రారంభిస్తున్నాం.. ఎవ్వరైనా సరే తమ సమస్యలను గ్రీవెన్స్ ద్వారా తమ దృష్టికి తీసుకు రావచ్చు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అందరూ.. బాధ్యతగా పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా 20 ఏళ్లుగా మర్చిపోయిన అభివృద్ధినీ గుడివాడలో చూపించేందుకు నేను చేస్తున్న ప్రయత్నంలో.. అధికారులు సహకరించాలని కోరారు. వేడుకల్లో భాగంగా పలువురు విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులను ఎమ్మెల్యే రాము ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ తాసిల్దార్ ఏవి రామాంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ లోకరాజు, గుడివాడ ఆర్ఐ నాగబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, రూరల్ మండల అధ్యక్షులు వాసే మురళీ, గుడివాడ వీఆర్వోల సంఘం అధ్యక్షుడు గూడపాటి లక్ష్మణరావు, పెద్ద సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలో పెండింగ్ అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేయాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) : టిడ్కో కాలనీలో పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశించారు. కాలనీలో పెండింగ్ అభివృద్ధి పనులు మరియు లబ్ధిదారులకు అప్పగించాల్సిన ఫ్లాట్ల వివరాలపై టిడ్కో... మున్సిపల్, టిడ్కో అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లేఅవుట్ మ్యాప్ ఇప్పటివరకు జరిగిన పనులు.. పెండింగ్ పనుల వివరాలను టిడ్కో ఎస్.ఈ. బి. చిన్నోడు తెలియజేసారు. ప్రాజెక్టు పూర్తిపై ఈనెల 24వ తేదీన కాంట్రాక్టర్లు మరియు అధికారులతో మరోసారి పూర్తిస్థాయి సమావేశం ఎమ్మెల్యే రాము కానున్నారు. టిడ్కో లేఅవుట్ కాలనీలో ఇప్పటివరకు 6వేల 9 వందల మంది లబ్ధిదారులకు ఫ్లాట్లు అప్పగించారు. మిగిలిన ఫ్లాట్లను కూడా త్వరలో లబ్ధిదారులకు అప్పగిస్తామనీ వెనిగండ్ల రాము తెలిపారు. కాలనీలో డ్రైనేజీ.. ఇతర సమస్యల పరిష్కారానికై ఈనెల 24వ తేదీన జరిగే సమావేశంలో.. కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లే టిడ్కో కాలనీలో ప్రజలు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకోల్లు భస్మకరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రామరాజు, టిడిపి నాయకులు ముళ్ళపూడి రమేష్ చౌదరి, టిడ్కో మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

చంద్రాల హైస్కూల్ లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

మైలవరం,జూన్ 20 (వార్తాప్రభ) : మండలంలోని చంద్రాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను ఆ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జొన్నలగడ్డ గంగాధరరావు మాట్లాడుతూ ప్రభుత్వం స్టూడెంట్ కిట్ స్కీమ్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి పేద,మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలనుకోవడం శుభ పరిణామం అన్నారు.నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం నాటికే విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు అందజేస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో నైపుణ్యతను ప్రదర్శిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నక్కా వెంకట రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరదా శ్రీను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు సుంకి రెడ్డి , శ్రీనివాసరావు, పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్లు వేములకొండ మహాలక్ష్మి, మెండ్యాల దుర్గారావు, ఉమా మహేశ్వరి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188